వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 116 విశాఖపట్నం, 14 ఫిబ్రవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఘనంగా ముగిసిన సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవం



శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ దంపతులకు కంచిపీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి నుండి పంపబడిన ప్రసాదం మరియు ఆశీర్వచన మాల అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం



కంచి పీఠాధిపతి వారు పంపిన మాలలను ఉభయులు ధరిస్తున్న శ్రీ షణ్ముఖ శర్మ దంపతులు. చిత్రంలో శ్రీ కె.వి. సత్యశ్యామ్, చింతలపాటి సత్యదేవ్, శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం, విశాఖ సమాచారమ్ సంపాదకులు శ్రీ సూరంపూడి వీరభద్రరావు.



మాస్టర్ ఇ.కె. గారి ప్రధమ పుత్రులు శ్రీ ఎక్కిరాల అనంత కృష్ణ గారితో శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ

ఎంవీపీకాలనీ, (విశాఖ సమాచారమ్): ఆధునిక యుగంలో భారతీయ సనాతన సంస్కృతీ సంప్రదాయాన్ని,ఆధ్యాత్మిక విజ్ఞాన చైతన్య ప్రభోదాన్ని విశ్వ వ్యాప్తం చేసిన సద్గురు శివానందమూర్తి, శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్య, శ్రీ భాష్యం అప్పలచార్యులు వంటి మహోన్నతులు నడచిననేల, సుబ్రహ్మణ్యస్వామి పేరున వెలసిన విశాఖపట్నమని, ఇది పరమపునీత మహానగరమని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ పేర్కొన్నారు.

గత తొమ్మిది రోజులుగా ఎంవీపీ కాలనీ సెక్టార్ - 6లోని ఏబీసీ పార్క్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి.

ఈ సందర్భంగా నగరంలోని పలువురు భక్తులు ప్రముఖులు శ్రీ షణ్ముఖ శర్మని ఘనంగా సత్కరించారు. ముగింపుకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వి సుబ్రహ్మణ్యం, విశిష్ఠ అతిధులుగా మాస్టర్ ఇ కె స్పిరిట్యువల్ సర్వీస్ మిషన్ వ్యవస్థాపక,అధ్యక్షులు శ్రీ మాన్ ఎక్కిరాల అనంతకృష్ణ, జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పాల్గొన్నారు.

కే వీ ఎస్ శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృత్వంలో యజ్ఞ, యాగాది క్రతువులు, వ్రతములు, సామూహిక కుంకుమార్చనాది ప్రత్యేక పూజలు నిర్వాహకులు వీ వీ ఆదినారాయణ మూర్తి , దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించగా, 250మందికి పైగా దంపతులు పాల్గొనడం విశేషం..

జి వి.సురేష్, పి. కామేశ్వరి బృందం తమ భక్తి సంగీత గానామృతంతో అధ్యంమూ అహూతులను అలరించారు .

ఈ కార్యక్రమాలలో ఏ యూ పూర్వపు రిజిస్ట్రార్ డా. వి. కృష్ణ మోహన్, శ్రీవారి సేవా బృందం - మాస్టర్ ఇ కె జనకులం కో - ఆర్డినేటర్ సిహెచ్. శ్రీనివాసరాజు వేయిమందికి పైగా భక్తులు శ్రద్ధ, ఆసక్తితో పాల్గొన్నారు.



సుమారు 1500లకు పైగా హాజరై శ్రీ షణ్ముఖ శర్మ గారి ప్రవచిత సౌందర్యలహరిలో మైమరచి ముగ్ధులవుతున్న భక్త సందోహం

## గవర్నర్‌కు జగన్ వీడ్కోలు



ఏపీలో సీఎం వైఎస్ జగన్ ఇవాళ బదిలీపై వెళ్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కు ఘనవీడ్కోలు పలికారు. రాజ్ భవన్ కు ఎప్పటిలాగే సతీసమేతంగా వెళ్లి గవర్నర్ దంపతులతో కాసేపు భేటీ అయిన జగన్ దంపతులు.. అనంతరం వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

తాజాగా కేంద్రం దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్లను బదిలీ చేయడంతో పాటు కొత్త వారికి కూడా అవకాశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా ఏపీ గవర్నర్ గా ఉన్న హరిచందన్ ను ఛత్తీస్ ఘడ్ కు పంపింది. ఆయన స్థానంలో కొత్తగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్ ను నియమించింది. దీంతో హరిచందన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టబోతున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులతో ప్రస్తుత గవర్నర్ హరిచందన్.. ఛత్తీస్ ఘడ్ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు పలువురు వీడ్కోలు పలుకుతున్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు విజయవాడ లోని రాజ్ భవన్ కు వెళ్లిన సీఎం జగన్ దంపతులు అక్కడ గవర్నర్ హరిచందన్ దంపతులతో భేటీ అయ్యారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ గా ఆయన అందించిన సేవల్ని గుర్తుచేసుకున్నారు. దేవుడి ప్రతిమల్ని జ్ఞాపకంగా అందచేశారు.

## వంగవీటి మోహన రంగా గురించి రాజ్యసభలో ప్రస్తావించిన బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు



గాజువాక, (విశాఖ సమాచారమ్): దివంగత కాపు నాయకుడు, పేద ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొంది ముష్కరుల చేతిలో రాజకీయ హత్యకు గురి అయ్యిన వంగవీటి మోహన రంగా గొప్పతనాన్ని పార్లమెంటులో ఎలుగెత్తి చాటి విజయవాడ లేదా మచిలీపట్నం జిల్లాల్లో ఒకదానికి ఆయన పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పార్లమెంటులో సోపవారం జీరో అవర్లో డిమాండ్ చేసిన బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు.

ఇతర నాయకుల పేర్లు జిల్లాలకు పెట్టిన వైసీపీ ప్రభుత్వానికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టడానికి ఎందుకు మనస్కరించలేదని నిలదీసిన ఎంపీ జీవీఎల్ ప్రజల పెన్నిధిగా ఎదిగాడన్న కారణంగానే వంగవీటి మోహన రంగాను హతమార్చారన్న ఎంపీ జీవీఎల్ ఇంకా అనేక అంశాలు ప్రస్తావిస్తూ, విజయవాడ ఎయిర్పోర్ట్ కు వంగవీటి మోహన రంగా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుగా పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు.

దీనిపై శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు బీజేపి నేత కరణంరెడ్డి నరసింగరావు ,పలువురు కాపు సంఘం నాయకులు రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావుకి ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ ఉత్తరాంధ్రకు చేసిన మేలును వివరించిన దియోధర్





కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): మేఘాలయ హోటల్ లో సోమవారం సాయంత్రం బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్ మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. కేంద్రం సహకారం తో ఆంధ్రాలో అన్ని రకాలుగా అభివృద్ధి జరిగింది అన్నారు. వైసీపీ ఆంధ్ర ప్రదేశ్ కు అన్యాయం చేస్తుంది అన్నారు.

రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ విఫలం అయిన పార్టీలు అన్నారు. ఆంధ్రా ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్టు అయిందని విచారం వ్యక్తం చేశారు. ఏపీకి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం అన్నారు. టీడీపీ, వైసీపీ కుటుంబ, కుల తత్వ, అవినీతి పార్టీలు అని అభివర్ణించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్ ను గెలిపించాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పీ వీ ఎన్. మాధవ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం ఆదేశాలతో రెండో సారి ఉత్తరాంధ్ర పట్ట భద్రు ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో వున్నాను అని తెలిపారు. 2017 ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు నేర వే ర్చాము అన్నారు. 2014 నుంచి కేంద్రం నుంచి ఉత్తరాంధ్రకు నిధులు, సంస్థలు బాగా వచ్చాయి అని తెలిపారు. 2019లో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వచ్చింది అని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర 34 నియోజక వర్గాల్లో జాతీయ రహదారుల అనుసంధానం జరిగింది అని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ లో హెచ్ ఆర్ ఏ, పెన్షన్ పాలసీ అమలు చేసాము అన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో కేంద్రానికి తమ

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## (మొదటి పేజీ తరువాయిలు)

### బీజేపీ ఉత్తరాంధ్రకు చేసిన మేలును వివరించిన దియోధర్

వాదన వినిపించారు అని గుర్తు చేశారు. ప్రధాని వాజపేయి హయాంలో రూ.1400 కోట్ల ఈక్విటీ ఇచ్చారు అన్నారు. ప్లాంట్ సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నుల కు పెరగనున్న నేపథ్యంలో ఉపాధి కూడా పెరుగుతుంది అన్నారు. విశాఖ ఈ ఎస్ ఐ ఆస్పత్రి పడకల సంఖ్య 300 నుంచి 500కి పెరిగింది అన్నారు. విజయనగరం జిల్లాకు ఈ ఎస్ ఐ ఆస్పత్రి మంజూరు అయిందని గుర్తు చేశారు. ఐ ఐ ఎం, గిరిజన యూనివర్సిటీ లకు భూ కేటాయింపుల కోసం కృషి చేశాం అన్నారు. విశాఖకు సీ జీ హెచ్ ఎస్ ఆరోగ్య కేంద్రం రావడంతో ఇక్కడే వైద్య సేవలు అందుతున్నాయి అని తెలిపారు. కేంద్రం విశాఖను స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చేస్తుంది అన్నారు.

అల్లూరి 125 జయంతి పురస్కరించుకొని మూడు స్ఫూర్తి కేంద్రాలు అభివృద్ధికి కేంద్రం ప్రణాళికలు ఆమోదించింది అని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పి విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు మాధవ్‌కి మాత్రమే వుంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్ ను గెలిపించాలని కోరారు.

మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. రవీంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మతి సుహాసిని ఆనంద్, అనకాపల్లి ఇంఛార్జి ప్రకాష్ రెడ్డి, యువ మో ర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సురేంద్ర మోహన్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ విజయా నంద రెడ్డి , జిల్లా మాజీ అధ్యక్షు లు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమికుల రోజు వెనకున్న ఆసక్తికర కథ




తల్లుల కోసం మదర్స్ డే, తండ్రుల కోసం ఫాదర్స్ డే, సోదరీమణుల కోసం సిస్టర్స్ డే, మహిళల కోసం వుమెన్స్ డే... ఇలా అందరికీ ప్రత్యేకంగా ఓ రోజు ఉన్నట్టు ప్రేమికుల కోసం ప్రేమికుల రోజు ఉంది. ఆ రోజునే వాలెంటైన్స్ డే అంటారు. అసలు ప్రేమను వ్యక్తం చేయడానికి ఒక రోజు అంటూ ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరమే లేదు. ప్రేమను ఎప్పుడైనా ఎలాగైనా వ్యక్తం చేయొచ్చు. అయితే వాలెంటైన్స్ డే జరుపుకోవడం వెనుక ఓ చరిత్ర ఉంది. అసలు వాలెంటైన్స్ డే అంటే ఏంటీ? ఆ రోజును ప్రేమికుల రోజుగా ఎందుకు గుర్తిస్తారు? ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజు ఎందుకు జరుపుకొంటారు? తెలుసుకుందాం.

వాలెంటైన్స్ డే ఎందుకు జరుపుకొంటారు అన్న ప్రశ్నకు రకరకాల సమాధానాలున్నాయి. వేర్వేరు చరిత్రలున్నాయి. అందులో బాగా ప్రాచుర్యంలో ఉన్నది మాత్రం వాలెంటైన్ గురించి. ఈ వాలెంటైన్స్ డే ఇప్పటిది కాదు. క్రీస్తు శకం 270 నాటిది. హింస, స్వార్థం, ద్వేషం లాంటి దుర్గుణాలపై పోరాడటానికి ప్రేమను మించిన ఆయుధం లేదని నమ్మేవాడు క్రైస్తవ మతగురువు వాలెంటైన్. క్రీస్తు శకం 270 కాలంలో రోమ్‌లో ఉండేవాడు. తాను నమ్మిన ప్రేమ సిద్ధాంతాన్ని యువకులకు బోధించేవాడు. యువతీయువకుల మధ్య ప్రేమ చిగురించేలా చేసేవాడు. అంతేకాదు... ప్రేమలో మునిగితేలుతున్న యువతీయువకులకు దగ్గరుండి మరీ పెళ్లి జరిపించేవాడు. ఆ సమయంలో రోమ్‌ను పాలిస్తున్న చక్రవర్తి పేరు క్లాడియస్. క్రూరాతిక్రూరమైన రాజు. ప్రేమ పెళ్లిళ్లు కాదు కదా అసలు పెళ్లిళ్లంటేనే ఆ చక్రవర్తికి ఇష్టం లేదు. అందుకే పెళ్లిళ్లపై నిషేధం విధించాడు.

ఓవైపు పెళ్లిళ్లు అంటే ఇష్టం లేని రాజు క్లాడియస్... మరోవైపు ప్రేమ పెళ్లిళ్లను ప్రోత్సహిస్తున్న వాలెంటైన్. ఆ రాజ్యంలో ప్రేమ పెళ్లిళ్లు ఎక్కువైపోయాయి. ఏం జరుగుతుందా అని క్లాడియస్ ఆరా తీశాడు. వాలెంటైన్ ప్రేమ పాఠాల గురించి తెలిసింది. అంతే... ఈ ప్రేమలకు, పెళ్లిళ్లకు వాలెంటైన్ కారణమని తెలుసుకున్న క్లాడియస్ అతడిని బంధించాడు. రాజద్రోహం చేశాడన్న ఆరోపణలతో మరణశిక్ష విధించాడు. అయితే ఎంతోమంది ప్రేమ పెళ్లిళ్లకు కారణమైన వాలెంటైన్... జైలులో ఉండగా జైలు అధికారి కూతురితో ప్రేమలో పడ్డాడు. అయితే వాలెంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీశాడు. చనిపోయేవరకు ప్రియురాలి గురించే తలచుకుంటూ ఉన్నాడు వాలెంటైన్. 'Your Valentine' అని ఆమెకు ఓ లేఖ కూడా రాశాడు. అలా 'Your Valentine' అనే మాట ప్రేమికుడికి పర్యాయ పదంగా మారిపోయింది.

ఫిబ్రవరి 14న వాలెంటైన్‌ను ఉరి తీశారు కాబట్టి అదే రోజున వాలెంటైన్స్ డే అంటే ప్రేమికుల రోజు జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అయితే భారతదేశంలో మాత్రం ప్రేమికుల దినోత్సవం జరుపుకోవడం 1990వ దశకంలో మొదలైంది. ఆర్థిక సరళీకరణ తర్వాత వాలెంటైన్స్ డే ఇండియాలో పాపులర్ అయింది. వివాదాలు కూడా ఉన్నాయి. ఇది ప్రేమికుల రోజు భారతదేశ సంస్కృతి కాదంటూ వ్యతిరేకించేవాళ్లున్నారు. వాలెంటైన్స్ డే వచ్చిందంటే చాలు... విశ్వహిందూ పరిషత్, శివసేన, భజరంగ్‌దళ్, శ్రీరాం సేన లాంటి హిందుత్వ సంస్థలు రంగంలోకి దిగుతుంటాయి. ప్రేమికుల రోజును వ్యతిరేకిస్తూ ధర్నాలు, ఆందోళనలు, గొడవలు మామూలే. ఇక ప్రేమికుల రోజు కార్పొరేట్ కంపెనీలు సృష్టించిన మాయ అన్న వాదన మరొకటి ఉంది. ఎందుకంటే వాలెంటైన్స్ డే సందర్భంగా వందల కోట్ల వ్యాపారం జరుగుతూ ఉంటుంది.

ప్రేమను సెలబ్రేట్ చేసుకోవడానికి ఓ రోజును కేటాయిస్తే తప్పేముంది అనేవాళ్లూ ఉన్నారు. సో... వాలెంటైన్స్ డే చుట్టూ జరిగే చర్చ కూడా ప్రేమలా అనంతమైనది. శాశ్వతమైనది.

## ఉపాధ్యాయుల గైర్హాజరుపై చర్యలు చేపట్టండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి జిల్లాలో పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పి వారిని జాతికి అంకితం చేయాల్సిన ఉపాధ్యాయులే విధులకు డుమ్మా కొడుతూ స్వంత పనులు చక్కపెట్టుకుంటున్నట్టు ఆధారాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు కోకొల్లలుగా ఫిర్యాదులు అందుతున్నాయని ఇటువంటి వారిని చూస్తూ ఉపేక్షించేది లేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ అన్నారు.

సోమవారం జిల్లా విద్యా శాఖాధికారులతో పాడేరు కాఫీ హౌస్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సభ్యులు సీతారాం మాట్లాడుతూ, డ్రాప్ ఔట్లు జిల్లాలో ఎంతమంది ఉన్నారు, గుర్తించిన రికార్డులపై ఆరా తీశారు, వారిని చేర్పించిన పాఠశాలల వివరాలు, వారిని పర్యవేక్షిస్తున్న అధికారులు గురించి అడిగి తెలుసుకున్నారు.

డుమ్మా కొడుతూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు త్వరిత గతిన నివేదిక సమర్పించాలని ఆయా మండల విద్యాశాఖ అధికారులుకు ఆదేశాలు జారీచేశారు.

**బాలలకు మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు**

అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలలను మత్తు పదార్థాలు, వ్యసనాలకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టేలా ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొందు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు సోమవారం పాడేరులో పర్యటించారు. గిరిజన సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ, డ్రగ్ కంట్రోల్, జిల్లా విద్యాశాఖాధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, స్త్రీ శిశు సంక్షేమ, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాఫీ హౌస్ లో నిర్వహించిన ఈ సమీక్షలో సభ్యులు సీతారాం మాట్లాడుతూ, బాలల, విద్యార్థుల జీవితాలను చిద్రం చేస్తున్న మత్తు పదార్థాలు, బాలల అక్రమ రవాణా వ్యవహారాలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతోందన్నారు. వీటికి దూరంగా ఉంచుతూ వారి బంగారు భవితకు ఎటువంటి చర్యలు తీసుకుంటే వాటిని విడనాడి పయనిస్తారో ఆయా అంశాలను ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు, సూచనలు రూపంలో అందిస్తున్నామని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పిల్లలతో, విద్యార్థులతో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సరఫరా చేయిస్తున్న వారిని అరెస్టులు చేయడమే కాకుండా వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలతో బాలలు మత్తు పదార్థాలు, అక్రమ బాలల రవాణా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు సమాయత్త మవుతున్నామని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలసి పనిచేసి చక్కని ఫలితాలు రాబట్టాల్సిందేనని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బంది జాబితాను సేకరించి వారిపైన క్రమ శిక్షణ చర్యలకు ఆదేశాలు ఇవ్వనున్నామని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు ఎం రజనీ, ఐసిడిఎస్. పిడి ఎన్.సూర్య లక్ష్మి, సిడిపిఓలు, జిల్లా విద్యా శాఖాధికారి డా. పి. రమేష్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండల రావు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్. రజని, పిఒడిటిటి డా. భారతి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ లవకుశ ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు హాస్టళ్ల పర్యవేక్షణలు చేపట్టాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సంక్షేమ వసతీగృహాలలో, పాఠశాలలలో జిల్లా శాఖ అధికారుల పర్యవేక్షణ లోపాల వల్ల విద్యార్థులు స్థానిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వెంటనే పర్యటించాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలక్టరు ఓ. ఆనందుకు వినతిపత్రాని అందించారు.అనంతరం పి.రాజశేఖర్ మాట్లాడుతూ మన్యం జిల్లాలో గల ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ వసతీగృహాలలో మెను సక్రమంగా అమలు చేయకపోవడంతో పౌష్టికరమైన ఆహార లోపాల వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు పాల్పడుతున్నారని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మక్కువ పాఠశాలలో ఆహార కొరతవల్లే విద్యార్థుల ఆరోగ్యం క్షనించి, సరైన వైద్యం లేక ఇంటర్ ద్వితీయ సంత్సరం చదువుతున్న కొండ గొర్రె యోగేశ్వరి మృతి చెందిందని, వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ చేపట్టి, బాధ్యులను విధులనుండి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఎన్ఎం లను నియమించాలని, వెల్ఫర్ హాస్టలల్లో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటి, వాచ్మెన్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు, వంటశాలలు, బోర్లు, పోస్టుమెట్రిక్ హాస్టలకు సొంత భవనాలు నియమించాలని మరియు తదితర మౌలికసదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, బకాయిలో డైట్ బిల్లులు ( మెస్ బిల్లులు ) వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విద్యార్థుల తరపున విజ్ఞప్తి చేస్తుందని, వెంటనే స్థానిక సమస్యలు పరిష్కారం చెయని యడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు కె. భాస్కరరావు, ఎల్. నవీన్, కె. రాజేంద్ర పాల్గొన్నారు.

## అనుమతి లేని పరిశ్రమలను గుర్తించండి : కలెక్టర్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పరిశ్రమలు నడపడం చట్ట విరుద్ధమని.. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పరిశ్రమలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. పరిశ్రమలు, ఏపీఐఐసీ, గ్రౌండ్ వాటర్, రవాణా, అగ్నిమాపక, పంచాయతీ, ఫ్యాక్టరీస్, ట్రాన్స్కో, పాల్యూషన్ తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై కమిటీ తొలుత చర్చించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు ఏక గవాక్ష విధానంలో వచ్చిన 38 దరఖాస్తులలో 24 దరఖాస్తులను కమిటీ ఆమోదించడం జరిగిందన్నారు. ఇందులో 13 దరఖాస్తులు వివిధ దశల్లో ఉండగా ఒక దరఖాస్తును తిరస్కరించినట్లు కలెక్టరు తెలిపారు. అదేవిధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలకు సంబంధించి 12 దరఖాస్తులకు వివిధ ప్రోత్సాహకాల క్రింద రూ.1.48 కోట్లు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ. 66.26 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా పరిశ్రమలు నడపడం చట్ట విరుద్ధమని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పరిశ్రమలను గుర్తించి నివేదిక సమర్పించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఇందుకు మండలాల వారీగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న 58 హజర్డస్ పరిశ్రమలకు గాను 57 పరిశ్రమల్లోను, రెడ్ కేటగిరీ కింద ఉన్న 12 పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల తనిఖీలు పూర్తిచేయడం జరిగిందని కలెక్టరు వివరించారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం టి.మురళి, ఏడీ కె.కృష్ణారావు, ఎపీఐఐసీ జెడ్ఎం బి.హరిధర్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జె.రంగలక్ష్మిదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, పాల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్.అశోక్, డీపీవో ఆర్.విక్టర్, ట్రాన్స్ పోర్ట్ అధికారి పీవీ సాయి ప్రసాద్, అగ్నిమాపక, గ్రౌండ్ వాటర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్సీ ఎస్టీ ఇండస్ట్రీస్ ప్రతినిధి వెంకట్రావు ఇతర అధికారులు హాజరయ్యారు.

## జగనన్న గృహ పథకాల్లో భారీ దోపిడీ: ఎంపీ రఘురామ



న్యూఢిల్లీ: జగనన్న గృ హ పథకాల్లో భారీ దోపిడీ జరిగిందని, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఎంపీ రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇంటికి ఒక్క రూపాయి కూడా కట్టవద్దని ఎన్నికల ప్రచారంలో జగన్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సగం ఇళ్లు మంజూరు చేసినా నిర్మాణం చేపట్టలేదని ఆరోపించారు. ప్రధానమంత్రి స్కీమ్ కింద రూ. లక్షా 50 వేలు వస్తుందని, ఏపీ ప్రభుత్వం ఇచ్చేది రూ.30 వేలు మాత్రమేనని ఆయన అన్నారు. ప్రజలు రూ.5 లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకుంటున్నారని, జగన్ ప్యాలెస్ వీడి కాలనీలను సందర్శించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో అడిగే హక్కు గవర్నర్‌కు ఉంటుందన్నారు.

గత గవర్నర్ ఆమోదించిన జీవోలను కోర్టు కొట్టివేసిందని రఘురామ పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌తో రాజ్యాంగ సంరక్షణ జరుగుతుందని, అబ్దుల్ నసీర్ మంచి న్యాయ కోవిదుడని ఆయనను ఏపీ గవర్నర్‌గా నియమించారని రఘురామ అన్నారు.

అయితే గవర్నర్‌ను మారుస్తారని సీఎం జగన్ ఊహించలేదని అన్నారు. చర్చిలకు, నిర్మాణాలకు ప్రజల సొమ్మును కేటాయిస్తున్నారని, గత గవర్నర్ ఎన్నో జీవోలకు సంతకాలు పెట్టారని.. వాటిని కోర్టు కొట్టేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో అడిగే హక్కు గవర్నర్‌కు ఉంటుందన్నారు.

### పంచాంగం

మంగళవారం 14 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర ఋతువు
పుష్య మాసం

తిథి : బ. నవమి రా. 02.47
నక్షత్రం : అనూరాధ రా. 09.48
వర్జ్యం : తె. 03.08 ల 04.40 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## కరాటే విజేతలను అభినందించిన కలెక్టర్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కరాటే విజేతలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. విశాఖపట్నంలో జరిగిన ఆరవ అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన - ఆరు సంవత్సరాల విభాగంలో బి. తమన్ రాజ్ (రజతం), 9 సంవత్సరాల లోపు విభాగంలో ఎం.కార్తికేయ (రజతం), 7 సంవత్సరాల లోపు విభాగంలో కె. ఆకాశ్ (కాంస్యం), 8 సంవత్సరాల లోపు విభాగంలో ఎం.యువరాజ్ (కాంస్యం) - సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## 13వ హాకీ ఇండియా సీనియర్ మహిళల జాతీయ ఛాంపియన్షిప్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 15వ తేదీ నుంచి కాకినాడ డీఎస్ఏ స్టేడియంలో జరగనున్న13వ హాకీ ఇండియా సీనియర్ మహిళల జాతీయ ఛాంపియన్షిప్ పోటీలకు ఏర్పాట్లు పూర్తయినట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ బీఎం చాణక్యరాజ్ తెలిపారు. సోమవారం ఛాంపియన్షిప్పై డీఎస్ఏ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చాణక్యరాజు మాట్లాడుతూ హాకీ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) మార్గనిర్దేశనంతో హాకీ కాకినాడ జిల్లా సహకారంతో హాకీ ఆంధ్రప్రదేశ్ ఈ మెగా ఈవెంట్ను నిర్వహిస్తోందని తెలిపారు. గతేదాది డీఎస్ఏ స్టేడియంలోనే హాకీ ఇండియా జూనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్షిప్ విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో ఈ ఏడాది సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించే అవకాశం లభించిందన్నారు. హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ జి.హర్షవర్ధన్ మాట్లాడుతూ ఈ పోటీల్లో 26 జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఎనిమిది పూల్స్లో పోటీలు జరగనున్నాయని.. 25వ తేదీన సెమీఫైనల్స్, 26న ఫైనల్ పోటీలు జరగనున్నట్లు వివరించారు. హాకీ ఇండియా నుంచి అంపైర్లు వస్తున్నారన్నారు. ఈ పోటీల్లో ప్రతిభకనబరిచిన వారు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే శిబిరాలకు ఎంపికవుతారని వివరించారు. హాకీ ఆంధ్రప్రదేశ్ సలహాదారు ఎం.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 80 ఏళ్ల హాకీ చరిత్రలో ఆంధ్రప్రదేశ్లో తొలిసారి ఈ మెగా ఈవెంట్ జరుగుతుందన్నారు. ఆస్ట్రోటర్ఫ్ హాకీ మైదానంలో జరిగే ఈ ఈవెంట్ను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో కృషిచేయాలని కోరారు. హాకీ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ, ఈవెంట్ సమన్వయకర్త వి.రవిరాజు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన హాకీ ఇండియా సీనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్షిప్ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా గారి అధ్యక్షతన 17 సమన్వయ శాఖల సమావేశం జరిగినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, కాకినాడ నగరపాలక సంస్థ తదితర విభాగాలు సహకరించనున్నట్లు వెల్లడించారు. సన్నద్ధత పనుల్లో భాగంగా నగరపాలక సంస్థ దాదాపు మూడు లక్షల ఖర్చుతో లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రమాణాలకు అనుగుణంగా భోజన, వసతి ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హాకీ ఆంధ్రప్రదేశ్ కోశాధికారి పి.థామస్ పీటర్, డీఎస్ఏ చీఫ్ కోచ్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 14-02-2023

# ఎస్సీ పథకాలు పునరుద్ధరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని Gvmc గాంధీ పార్కుల్లో సోమ వారం జరిగిన దీక్ష, ధర్నా సమావేశంలో బీజేపీ ఎ స్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కే ఎన్ పి చక్రవర్తి పాల్గొని, మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీసుల

ఎదుట 2023 ఫిబ్రవరి 13న 24 గంటల ధర్నా , నిరాహార దీక్షలు జరుగుతాయి అన్నారు. ఎ.పి.లో

YSRCP రాష్ట్ర ప్రభుత్వం 26 పథకాలను రద్దు చేసింది అని దుయ్యబట్టారు.

3 1/2 సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడం లేదు అన్నారు. దీని కారణంగా దాదాపు 10 లక్షల మంది ఎస్సీ దళితులు ఇబ్బందుల్లో ఉన్నారు అన్నారు.

A.P.లోని అన్ని జిల్లాల యువత నిరుద్యోగం మరియు నైపుణ్యం లేమితో బాధపడుతున్నాయి అని వాపోయారు.

అభివృద్ధి లేక తల్లిదండ్రులు మరియు పిల్లలు కూలీలుగా పనిచేస్తున్నారు.

10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు పీజీ చదివి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారు.

హెూటల్ కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. దళిత వ్యవసాయ కూలీలు ఉన్నారు

ఆహారం, ఆశ్రయం, ఆర్థిక మరియు మానసిక మొదలైన అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు.

చాలా మంది యువకులు ఉద్యోగం లేదా రుణం పొందడానికి ఏజ్ బార్‌గా మారుతున్నారు. NSFDC: ఉన్నాయి

1 కోటి నుండి 60 లక్షల రుణం మొత్తం దేశంలోని నిరుద్యోగులకు మరియు రాష్ట్రంలో 32,000 కోట్లకు అవకాశం ఉంది.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ దిక్కు మార్చడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం.

నిధులు రాకపోవడం వల్ల 10 లక్షల మంది గ్రామ దళితులు నిరుద్యోగులుగా మారారు.

3 1/2 సంవత్సరాలుగా రాస్తారోకోలు, ధర్నాలు, బంద్‌లు నిర్వహిస్తున్నారు.

BJP A.P. రాష్ట్ర SC మోర్చా ఆధ్వర్యంలో %హజ% యువత మరియు రైతు కూలీల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నాము.

అయితే వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రభుత్వం రైతు, ఎస్సీ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది.

13'' ఫిబ్రవరి 2023న 24 గంటల ధర్నా నిర్వహిస్తము. A.P. లో YSRCP రాష్ట్ర ప్రభుత్వం 3సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ యొక్క 26 పథకాలను రద్దు చేసింది. దీని కారణంగా A.P.లోని అన్ని జిల్లాల నుండి దాదాపు 10 లక్షల మంది SC దళితులు ఉపాధి లేక, నైపుణ్యం లేకపోవడంతో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు మరియు పిల్లలు కూలీగా పనిచేస్తున్నారు. వారు 10h'', ఇంటర్, డిగ్రీ మరియు P.G చదివినా వారు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి పని చేస్తున్నారు. హెూటల్ కార్మికులు, సెక్యూరిటీ గార్డులు మొదలైనవి. దళిత వ్యవసాయ కార్మికులు ఆహారం, నివాసం, ఆర్థిక మరియు మానసిక వంటి అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. SC, ST సబ్ ప్లాన్‌ఫండ్‌ల దిశ మార్పును మేము వ్యతిరేకిస్తున్నాము. దీని కారణంగా 10 లక్షల మంది గ్రామ దళితులు నిరుద్యోగులుగా మారారు. మేము రాస్తారోకోలు, ధర్నాలు, బంద్‌లు నిర్వహించాము. .ఎస్సీ దళిత వోత్‌ల అభ్యున్నతి కోసం, కింది సహకారం/సహాయం ఇవ్వబడుతుంది మరియు అందించబడుతుంది:

**డిమాండ్ లు ఇవే:**

1) వ్యాపార ఆసక్తికి పూచీ లేకుండా రూ. 1 లక్ష నుండి రూ. 50 లక్షల వరకు రుణం ఇవ్వాలి. 2) ప్రతి గ్రామం ఎస్సీ దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలి. 3) రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక సదుపాయాలు దళిత కాలనీలలో అందించాలి. సౌకర్యాలు ఎస్సీ గృహాలకు నిర్వహించబడతాయి, వీటిని గౌరవనీయ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వానికి తెలియజేయండి. %ర్యూ%. దళిత యువకులు మరియు వ్యవసాయ కూలీలకు పై సౌకర్యాలు కల్పించాలని మేము అభ్యర్థిస్తున్నాము,

బీజేపీ ఎస్సీ మొర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంఛార్జి శ్రీ మతి ఎం. మల్లీశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసీపీ చేతగాని పాలన సాగిస్తుంది అన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు పెరుగుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎస్సీ morcha జిల్లా అధ్యక్షులు కోడూరి సంజీవరావు మాట్లాడుతూ, రద్దు చేసిన పథకాలను పునరుద్ధరణ చేయాలని కోరారు.

ధర్నా సమావేశంలో పాల్గొన్నావారు

బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోదర్

1)శ్రీ.కోడూరు సంజీవరావు Bjp sc మోర్చా విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు

2) KNP.చక్రవర్తి జీ Bjp ఎస్సీ మోర్చా A.P.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

AP రాష్ట్రం

4) Bjp SCMorcha A.P.State యొక్క మంచ నాగ మల్లీశ్వరి జోనల్ ఇంచార్జి ఉత్తర ఆంధ్ర

5) K.Vijay laxmi Bjp sc% మోర్చ AP స్టేట్

6 కార్యనిర్వాహక సభ్యుడు G.రాకేష్ చంద్ర G.S. Bjp sc మోర్చా విశాఖ (జిల్లా)

7) K. రావు G.S. Bjp sc మోర్చా విశాఖ (DIST)

8) సుబ్రమణ్యం Bjp for sc మోర్చా (DIST ఇంఛార్జ్) తదితరులు పాల్గొన్నారు.

## నిన్ను నువ్వు తెలుసుకో..

అతి కష్టమైన పని నిన్ను నీవు తెలుసుకోవడం.. అతి సులభమైన పని ఇతరులకు సలహాలివ్వడం..

వయస్సు పెరిగే కొద్ది సమాజంలో, మనిషి జీవితం ఆప్యాయతకి మంచితనానికి చిరునామా మరియు అలంకరణ కావాలి, కానీ అహంకారానికి, ద్వేషానికి, గొడవలకు మూలం కాకూడదు..

జీవితంలో ఆనందం, సంతృప్తి, విజయం అనేవి మనం ఎంపిక చేసుకునే నిర్ణయం మీద ఆధారపడి ఉంటాయి..

నీకు కావలసిన దాని కోసం శ్రమించకుండా పోగొట్టుకున్న దాని గురించి ఏడవటం మూర్ఖత్వం అవుతుంది..

చాలా త్వరగా చాలా సులభంగా ఎటువంటి బాధలు లేకుండా సాధించిన దానిలో ఎటువంటి తృప్తి ఉండదు.. ఎప్పుడైతే నువ్వు కష్టపడి.. చాలా ఆలస్యంగా.. కొన్ని ఒడిదొడుకులు తట్టుకుని సాధిస్తావో దానిలో నీకు కొండంత తృప్తి దొరుకుతుంది.

## జీవిఎంసిలో "స్పందన"కు 57 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ సోమవారం నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 57 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 7, మూడవ జోనుకు 4, నాలుగవ జోనుకు 4, అయిదవ జోనుకు 20, ఆరవ జోనుకు 9, ఏడవ జోనుకు 1, ఎనిమిదవ జోనుకు 3, మెయిన్ ఆఫీసునకు 9, మొత్తము 57 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా & అక్కౌంట్స్ విభాగానికి 4, రెవెన్యూకు 8, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 19, ఇంజనీరింగ్ కు 5, యుసిడికి 16 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., ఆ తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని అదనపు కమిషనర్ అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, డిసి(రెవెన్యూ) ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రత్యేక (బడ్జెట్) సమావేశం వాయిదా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఈ నెల 15 తేదీన జరగవలసిన ప్రత్యేక సర్వసభ్య బడ్జెట్ సమావేశం శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా వాయిదా వేయడం జరిగిందని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఫిబ్రవరి 15వ తేదీన జరగవలసిన బడ్జెట్ సమావేశం వాయిదా వేయబడినదని, ఎన్నికల నియమావళి ముగిసిన పిదప తదుపరి సమావేశం తేదీ సమయం తెలియజేయబడును.

## స్టింగ్ యొక్క నూతన ప్రచారంతో ఈ వేసవికి సరికొత్త శక్తిని జోడించిన అక్షయ్‌కుమార్

**న్యూఢిల్లీ:** పెప్సికో ఇండియాకు చెందిన స్టింగ్, భారతదేశ యువతను ఉత్తేజపరిచే శక్తితో గొప్ప ఉత్సాహం యొక్క ఆకస్మిక భావాన్ని రేకెత్తిస్తూ సుప్రసిద్ధమైనది. తమ వినియోగదారులను శక్తివంతం చేయడంలో తమ ప్రయత్నాలను కొనసాగిస్తూ, స్టింగ్ నేడు తమ నూతన ప్రచారాన్ని తమ బ్రాండ్ అంబాసిడర్ మరియు సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్‌తో విడుదల చేసింది. ఈ ప్రచారం, ఈ వేసవిలో వీక్షకులను ఆకట్టుకుంటూ అత్యంత చమత్కారమైన మరియు ఉత్సాహపూరితమైన చిత్రంతో రానుంది. ఇది బ్రాండ్ యొక్క 'ఎనర్జీ బోలే తో స్టింగ్' అనే నమ్మకాన్ని ప్రతిధ్వనింపజేస్తుంది.

ఈ చిత్రం ఓ కళాశాలలోని రసాయన ల్యాబ్‌లో ప్రారంభమవుతుంది. ఇక్కడ చికాకుగా ఉన్న ఓ ప్రొఫెసర్ సైన్స్ ప్రాజెక్టులను సమీక్షిస్తుంటారు. ఒకరి తరువాత ఒకరు విద్యార్థులు తమ వినూత్నమైన ప్రోటోటైప్స్‌ను సమర్పిస్తుంటారు. అయితే వారంతా కూడా ప్రొఫెసర్ నుంచి ఎలాంటి స్పందననూ అందుకోరు. కోపిష్టి అయిన ప్రొఫెసర్, అన్ని ప్రాజెక్ట్‌లనూ తిరస్కరిస్తుంటాడు. అలాంటి వాడు కూడా అక్షయ్‌కుమార్ స్టింగ్ శక్తితో తీర్చిదిద్దిన తన ప్రాజెక్ట్‌తో రాగానే ఆశ్చర్య పోతాడు. తక్షణమే శక్తిని అందించే స్టింగ్‌ను అక్షయ్‌కుమార్ ఒక్క గుటక వేయగానే, లేబరేటరీ తలకిందులవుతుంది, ప్రొఫెసర్‌ను ఆశ్చర్యపోయేలా చేయడమే కాదు, మూగవాడిగానూ మారుస్తుంది. ప్రొఫెసర్ రియాక్షన్ కోసం వేచి చూసిన అక్షయ్, నవ్వుతూ ప్రొఫెసర్‌ను హిందీలో 'అబ్ మజా ఆయా సర్ ?' అని ప్రశ్నిస్తాడు. ఇది బ్రాండ్ ట్యాగ్‌లైన్ 'ఎనర్జీ బోలే తో స్టింగ్' అంటూ ముగుస్తుంది. తద్వారా ఒక్క లైన్‌లో చిత్రం గురించి చెబుతుంది.

స్టింగ్ యొక్క నూతన ప్రచారం గురించి నసీబ్ పురి, సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్, ఎనర్జీ హైడ్రేషన్ అండ్ ఫ్లేవర్స్, పెప్సికో ఇండియా మాట్లాడుతూ శీతల పానీయాల విభాగంలో అసలైన ట్రయల్‌బ్లేజర్‌గా స్టింగ్ నిలుస్తుంది. ఇది కమ్యూనికేషన్ సహా పలు అంశాలను పునర్నిర్వచించింది. స్టింగ్ ప్రచారాలన్నీ కూడా మా వినియోగదారుల నడుమ బలంగా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. బ్రాండ్ పట్ల అవగాహన కల్పించేందుకు చమత్కారంతో కూడిన, ఆశ్చర్యపరిచే మరియు అత్యున్నత వినోదాన్ని అనుసరిస్తుంటాము.

## ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున అన్నారు . సోమవారం కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేపడుతున్న ఆర్థిక అక్షరాస్యత వారం - 2023 (ఫైనాన్షియల్ లిటరసీ వీక్ -2023)కు సంబంధించిన పోస్టర్లను ను జిల్లా కలెక్టర్ , ఎల్.డి.ఎం వి.ఎస్ శర్మ తో కలిసి ఆవిష్కరించారు.

''మన రక్షణకు మంచి ఆర్థిక ప్రవర్తన " Good Financial Behaviour- Your Saviour) అనే నినాదంతో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని ఎల్.డి.ఎం వి.ఎస్ శర్మ వివరించారు. ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సిఎఫ్ఎల్, ఎఫ్ఎల్సి, బ్యాంకుల ద్వారా సమావేశాలు నిర్వహిస్తామన్నారు .

నియంత్రిత సంస్థల నుండి మాత్రమే అవసరం మేరకు రుణాలు తీసుకోవాలని, ఇప్పుడు పొదుపు చేయండి, భవిష్యతును సురక్షితం చేసుకోండి, పొదుపు చేసే అలవాటే మిమ్మల్ని ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడగలదు అనే విషయాన్నీ ప్రజలు గమనించాలని ముద్రించారు. బ్యాంకు వినియోగదారులను అప్రమతం చేయడానికి రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా పలు సూచనలు చేసింది. ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచడానికి పోస్టర్లను ముద్రించింది.

ఓ.టి.పి, పాస్ వర్డ్ , పిన్ లేదా బ్యాంకు ఖాతా వివరాలను ఇతర వ్యక్తిగత వివరాలను ఇతరులు ఎవ్వరితోనూ పంచుకోకూడదని పోస్టర్ల ద్వారా చైతన్యం చేయడం జరుగుతుందని ఎల్.డి.ఎం తెలిపారు. ఫోన్ లో గోప్యమైన సమాచారం అనగా లొకేషన్, కెమెరా, కాంటాక్ట్ మెసేజ్ లు వంటి మొదలైన వాటిని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్త వహించాలన్నారు.

కష్టబడి సంపాదించిన డబ్బు విలువైనదని, తెలివిగా ఖర్చు చేయాలనీ, ముందుగా బడ్జెట్

## చరిత్ర పరిశోధకులు, ప్రముఖ న్యాయవాది దిగవల్లి



దిగవల్లి వేంకట శివరావు చరిత్ర పరిశోధకులు, రచయిత, న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన అనేక చారిత్రికాంశాలను పరిశోధించి పుస్తకాలు రచించారు.

దిగవల్లి వేంకట శివరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఫిబ్రవరి 14 1898 న వెంకటరత్నం, సూర్య మాణిక్యాంబ దంపతులకు జన్మించారు. రాజమండ్రి లో ఫస్టు ఫారం చేరి ఎస్.ఎస్.ఎల్.సి దాకా వీరేశలింగం పాఠశాలలో చదివారు. 1916 లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఇంటర్మీడియట్, బి.ఎ తరువాత న్యాయ కళాశాలలో బి.యల్ మద్రాసు లోనే పూర్తిచేసి 1922 నుండి విజయవాడలో ప్రముఖ న్యాయవాదిగా ప్రసిద్ధి చెందారు.

అంతేకాక వారు చరిత్ర పరిశోధకుడుగా గ్రంథ కర్తగా ప్రసిద్ధి. చరిత్రకు సంబంధించి ఇంకా వెలుగు చూడని క్రొత్త విషయాలు చదవాలి వ్రాయాలి అనేది ఆయనకు లక్ష్యంగా వుండేది. అనేక పుస్తకాలు చదివి చారిత్రాత్మకమైన అనేక అపురూపమైన వ్యాసములు, పుస్తకములు వ్రాశారు. వారు నీతి నిజాయితీకి మరోపేరు. అవినీతి ఆటగోడుతనంసహించేవారు కాదు. కల్లాకపటం వారి దరిదాపుల్లోకి రావటానికి సాహచించేవికావు. 1930-1947 మధ్యకాలంలో గాంధీ గారి స్వాతంత్ర్యోద్యమం పిలుపులో వారు సాహిత్య, రాజకీయ, న్యాయవాద పరిజ్ఞానంతో చేసిన కృషి అపారం. ఉపన్యాసాలు ఇవ్వటం ఉపన్యాసాలకి వెళ్ళ టం వారు అరుదుగా చేసేవారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఎటువంటి గౌరవాలు సన్మానాలు స్వీకరించేవారు కాదు. తను వృత్తిరీత్యా న్యాయవాదినని, జైలుకు పోలేదని కారణాలు చెప్పి నిరాకరించేవారు. వినపట్టం కొంచంగా తక్కువ కావటంతోనే 1965 లోనే కోర్టుకు వెళ్లడం మానేశారు. అప్పటికి వారికి చాల పెద్ద పెద్ద కేసులు విచారణకుండేవి. ఆత్మగౌరవం వారికి సంధిపడరాని విషయం. కోర్టు మానేసినప్పటికీ వారి సలహాకోసం కక్షిదారులు వస్తూవుండేవారు. అలాగ వారు న్యాయ సలహాలు ఇస్తూ 1980 దాకా విజయవాడలోనే వుండేవారు. వారి సతీమణి కమల 1978 లో పరమదించారు. 1980 లో 83 ఏండ్లు పై బడ్డ తరువారు శివరావుగారు హైదరాబాదులో వారి కుమార్ల వద్ద వుండేవారు. వారి సాహిత్య కృషే వారి జీవిత చరిత్రలో చాల పెద్ద పర్వం. వారు దాదాపుగా 40 పుస్తకాలు, 400 వ్యాసాలు వాశారు. వారు వ్రాసిన వ్యాసాలు అనేక పత్రికల్లో ప్రకటితమయ్యేవి అనేక చారిత్రక విషయములు ఎక్కడెక్కడనుంచో త్రవ్వి బహువిధ కృషితో వాటిని తెలుగువారి కోసం సరళమైన తెలుగులో మంచి శైలిలో వెలుగులోకి తీసుకుచ్చారు. కచ్చితమైన తారీఖులు పేర్లు సంఖ్యలు వారికి కొట్టిన పిండి. వారి చేతివేళ్లమీద వుండేవి. కట్టల కట్టలుగా వ్రాసుకునియన్న నోట్సుల్లోంచి ఏ విషయంపైన కావలసినా చాల సునాయాసంగా బయటకు తీయగలిగేవారు. మొదటి నుంచీ పుస్తకం చదువుతున్నప్పుడే నోట్సు వ్రాసుకోటం వారికి చిరకాలపు అలవాటు. ఆ విధంగా వారు చరిత్ర పరిశోధన చేసి వ్రాసిపెట్టుకున్న అనేక నోట్సుల కట్టలు చాల విలువైన ఖజానాలాంటివి చరిత్ర పరిశోధకులకు చాల ఉపయోగ పడగలవి ఇంకా ఉన్నాయి. వారి అముద్రిత గ్రంథములు, వ్యాసములు కూడా చాలవున్నవి. ముఖ్యంగా కథలు గాథలు 5 మరియు 6 భాగములు చాల విలువైనవి.

ఆయన 1990 వరకు చురుకుగా 85 యేండ్లు దాటిన పిమ్మట కూడా యధావిధిగా చదువుతూ వ్రాసుకుంటూ వుండి సాహిత్యకృషి చేశారు. ఆయన 1985 నుండి 1990 మధ్య కాలంలో వ్రాసిన 55 వ్యాసాలు వివిధ పత్రికలలో ప్రచురించబడ్డాయి. వాటిలో 32 వ్యాసాలు రాజమండ్రి నుంచి ప్రచురింపబడే "సమాలోచన" పత్రికలోనూ, 3 వ్యాసాలు నెల్లూరు నుండి ప్రచురించబడే "జామీను రైతు" పత్రికలోనూ, 8 వ్యాసాలు "ఉదయం" పత్రికలోనూ, 10 వ్యాసాలు "ఆంధ్రప్రభ" దినపత్రికలోనూ, 2 వ్యాసాలు "ఆంధ్రప్రభ" వారపత్రికలోనూ ప్రచురించారు. ఏప్రిల్ 25 1983 న ఆయన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన నందమూరి తారకరామారావు గారికి కాంగ్రెస్ పరిపాలనలో దిగజారిన సాహిత్య పోషణ గూర్చి బహిరంగ లేఖ వ్రాసారు.

1981 అక్టోబరులో ప్రముఖ రచయిత డా.ఎన్ గోపి గారు తమ రచనలను శివరావు గారికి బహుకరించారు. డా గోపి గారు 1988 లో వారు రచించిన పుస్తకం ఒక దానిని శివరావుగారికి అంకితం చేశారు. 1981 నవంబరులో ప్రముఖ రచయిత ఆరుద్ర శివరావుగారిని సాహిత్య గోష్ఠి జరిపారు. మే 4 1983 న కావలి జవహర్ భారతి సంస్థ అధిపతి ఎం.పి.ఆర్.రెడ్డి శివరావుగారి బహిరంగ లేఖని అభినందిస్తూ వ్రాశారు. ఫిబ్రవరి 26 1983 న కాట్రగడ్డ మధుసూదనరావు తమ మిత్రులు మాజీ మంత్రితో కలసి వారు తలపెట్టిన "కృష్ణాజిల్లా కాంగ్రెస్ చరిత్ర"కు సలహా నివ్వమని శివరావుగారిని కోరారు.

ఉన్నత ఆశయాల గీటురాయితో పనిచేసే శివరావుగారికి చరిత్రాంశాలపై వ్రాతల లోటుపాటులు సరిపెట్టు కోలేరు. ఆ రోజులలోనే తెలుగు అకాడమీ వారు శివరావుగారిని మాండలిక పరిశోధన గూర్చి తమ అభిప్రాయాలు సలహాలివ్వమని కోరారు. 1985 లో వారి ఆఖరి పుస్తకము "వీరేశలింగం వెలుగు నీడలు"ను త్రిపురనేని వెంకటేశ్వరావుగారి "వేమన వికాసకేంద్రం" వారు ప్రచురించారు. శివరావుగారు 90 ఏండ్ల తరువాత వారి కుమారునితో పాటు ఆంధ్రేతర రాష్ట్రములకు వెళ్ళడం మూలంగా కొన్ని రచనలు ప్రచురింపబడలేదు. సమాలోచన పత్రికాధిపతి బులుసు సీతారామశాస్త్రిగారు 1988 పరమదించబట్టి వారి పత్రిక మూతపడిపోయింది. అప్పటి దాకా శివరావుగారి వ్యాసాలు ఆ పత్రికలో చాల ప్రచురితమైనవి.

1988 ఫిబ్రవరి 15 ఆంధ్రప్రభలో డా అక్కిరాజు రమాపతి రావు గారు వ్రాసిన "ప్రామాణిక చరిత్రకారుడు దిగవల్లి" అనే సమీక్షా వ్యాసం శివరావు గారి సాహిత్య కృషి సమీక్ష. 1990 సంవత్సరంలో శివరావుగారు 93 ఏండ్లు పూర్తిచేసుకుని ఆరోగ్యంగానే వుంటూ అంతర రాష్ట్ర వాసంలో వారికి తగిన పుస్తకాలు పత్రికలు దొరక్క పోయినా కూడా సాధ్యమైనవి తెప్పించుకు చదువుతూ వ్రాస్తూ చాల నిశితమైన మనోబలంతో వుండేవారు. వారు సాహిత్య కృషి మాత్రం మానకుండా జీవితాంతం చదువుతూ వ్రాస్తూ వుండి చివరకు 95 పైబడి తరువాత 03-10-1992 న భోపాల్ నగరంలో "a narrative of the campaign in India which terminated the war with Tippusultan in 1792" అనే పుస్తకం చదువుతూనే వారి కుమారుని వద్ద చివరి శ్వాస వదిలారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## ఖజానా శాఖాధికారి గణేష్ కి నివాళి, సంతాపం



**విజయనగరం:** విజయనగరం ఖజానా శాఖాధికారి ఎస్.ఆర్.కె. గణేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది సంతాపం ప్రకటించారు. స్థానిక ఖజానా శాఖ కార్యాలయంలో సోమవారం గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఖజానా శాఖ డీడీ ఆర్.ఎ. సమర్పణ కుమార్, ఏటీవోలు నితిన్ జోషి, ఆదిత్య సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది పద్మనాభం, ఆదినారాయణ, రామరాజు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవసరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆర్థిక అక్షరాస్యత ప్రతీ ఒక్కరికీ అవసరమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆర్థిక అక్షరాస్యతపై రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ మంచి ఆర్థిక ప్రవర్తన - మిమ్ములను కాపాడుతుంది అనే నినాదంతో రిజర్వు బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమానికి పిలుపునిచ్చింది అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఈ నెల 17వ తేదీ వరకు పాటించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపి జివిబి ప్రాంతీయ మేనేజర్, ఎస్.బి.ఐ, డి.సి.సి.బి తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.


## జగనన్నకు చెప్పుదాం (స్పందన) కార్యక్రమానికి 110 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెపుదాం ( స్పందన) కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 110 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 82 ఉన్నాయి. హౌసింగ్ కు 07, మున్సిపల్ శాఖ కు 02, మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు . పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. స్పందన లో అందిన వినతులు పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

## సిక్కింలోని యుక్సోమ్‌కు వాయువ్యంగా భూకంపం



**సిక్కిం:** సిక్కింలో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. సిక్కింలోని యుక్సోమ్‌కు వాయువ్యంగా 70 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో సోమవారం తెల్లవారుజామున 4.15 గంటలకు భూకంపం సంభవించింది.యుక్సోమ్ పట్టణంలో సోమవారం తెల్లవారుజామున రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో ఇళ్లలో నిద్రపోతున్న జనం లేచి రోడ్లపైకి పరుగులు తీశారు. ఆదివారం అసోంలోనూ భూమి కంపించింది.ఇటీవల టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భారీ భూకంపం వల్ల వేలాదిమంది మరణించిన నేపథ్యంలో భారతదేశంలోని సిక్కిం, అసోంలలో భూప్రకంపనలు సంభవించినపుడు జనం తీవ్ర భయాందోళనలు చెందారు. అసోంలో సంభవించిన భూకంపం ఘటన జరిగిన మరునాడే సిక్కింను భూప్రకంపనలు వణికించడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర కలవరపడ్డారు. భూమి కంపించినపుడల్లా ప్రజలు టర్కీ, సిరియా భూకంప విపత్తును గుర్తు చేసుకొని వణుకుతున్నారు.

## పార్వతీపురంలో ప్రారంభమైన అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్ షిప్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్ షిప్ పోటీలు పార్వతీపురంలో సోమ వారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పార్వతీపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో 66వ ఆంధ్ర ప్రదేద్ ఆర్చరీ (విలువిద్యా) పోటీలు ప్రారంభమయ్యాయి. 2023-2024 సంవత్సరపు అంతర జిల్లాల అండర్ 14 - 17 సంవత్సరాల బాలబాలికల విలువిద్యా క్రీడా పోటీలను జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు జ్యోతి ప్రజ్వన, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. పోటీలు 15వ తేదీ వరకు మూడు రోజులు జరగనున్నాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలో గల ఉమ్మడి13 జిల్లాల నుండి బాలురు 250 మంది బాలికలు 250 మంది 15 మంది సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ విలువిద్యా పోటీలు రిజర్వు, కాంపౌండ్, ఇండియన్ రౌండ్స్ అను 3 విభాగాల్లో నిర్వహిస్తున్నారు.జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ ఆత్మ స్థైర్యంతో, పట్టుదలతో ఏకాగ్రతతో ఆడాలని అలా ఆడితే పతకాలు, గెలుపు సిద్ధిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. జిల్లా నుండి ఖచ్చితంగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాక్షించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి.విద్యా సాగర్ నాయుడు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని, దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మంచి ఆరోగ్యం, తెలివి తేటలు, మంచి ప్రవర్తన ఒక్క క్రీడల వలనే సాధ్యం అని అందుకు ప్రతీ విద్యార్థి నచ్చిన క్రీడలలో ఒకదాన్ని ఎంచుకొని రాణించాలని అన్నారు. మంచి క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ క్రీడాకారులు అందరికి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యశాఖాధికారి డా.ఎస్.డి.వి.రమణ, ఆర్చరీ సెక్రటరీ డి. గాంధీ, ప్రతినిధులు జి. భానుమూర్తి. ఎం. మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 90 దరఖాస్తులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ నేతృత్వంలో జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జి.వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో 90 దరఖాస్తులు అందాయి.

తోటపల్లి రిజర్వాయర్ లేదా బ్యారేజ్ యొక్క ఎడమ కాలువకు సంబంధించిన ఒకటి, రెండవ బ్రాంచ్ కెనాల్స్ ప్రస్తుతం పని చేయకపోవడం వలన కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే సాగునీరుని విడుదల చేయవలసిందిగా గరుగుబిల్లి మండలం నాగూరు గ్రామానికి చెందిన ఎ.మధుసూదనరావు దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో రైతులకు సంబంధించిన సుమారు 5 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం బస్తాలను నేటికీ ప్రభుత్వం వారు కొనుగోలు చేయకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని గరుగుబిల్లి మండలం నాగూరు గ్రామానికి చెందిన ఎ.మధుసూదన్ రావు అర్జీ అందజేశారు.

మక్కువ మండలం ఆలగరువు గ్రామానికి చెందిన ఎస్.నాగేశ్వరరావు ఆలగరువు, పనసభద్ర ఉపాధి హామీ పథకం క్రింద గ్రావెల్ రోడ్డు వేసామని, దానికి ఆడిట్ కూడా జరిగిందని, సంబంధించిన బిల్లులు మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించారు.

మక్కువ మండలం కవిరిపల్లి గ్రామానికి చెందిన ఆర్.కృష్ణమూర్తి సర్వే నెంబర్ 70,71,72 తన యొక్క భూమిని సర్వే చేసి ఉన్నారని, అయితే ఇతరుల పేరు మీద నమోదు చేశారని, పాస్ పుస్తకం, టైటిల్ డిడిలో తన పేరు నమోదు చేయవలసిందిగా కోరారు.


మక్కువ మండలం లోతుగడ్డ గ్రామానికి చెందిన రైతులు గత 22 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 164లో భూమిని సాగు చేస్తున్నామని ఆ భూమికి పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు చేయవలసిందిగా టి.కస్తురీ, ఇతరులు కోరారు.

పార్వతీపురం మండలం పుట్టూరు గ్రామానికి చెందిన కె. రమేష్,పి.శివుడు, డి.పద్మ పుట్టూరు గ్రామపంచాయతీలో గ్రీన్ అంబాసిడర్ గా విధులు నిర్వహిస్తున్నామని మాకు 11 మాసాలుగా జీతం అందడం లేదని మాకు రావలసిన జీతము ఇప్పించవలసిందిగా కోరారు.

మక్కువ మండలం సంబర గ్రామానికి చెందిన జి.లక్ష్మణరావు రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని దరఖాస్తు అందజేశారు.

కొమరాడ మండలం మాదిలింగి గ్రామానికి చెందిన ఎ.పకీర్ నాయుడు సర్వే నంబర్100 లో 1-50 భూమిని వేరే వాళ్ళు ఆక్రమణ చేసి ఉన్నారని వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.లిపార్వతీపురం మండలం కోటవానివలస గ్రామానికి చెందిన జి.కళావతి విడో పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.వి.రమణ, జిల్లా వెద్య ఆరోగ్య అధికారి డా.బి.జగన్నాథరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిడగల్లు కిడ్నీ బాధితులను ఆదుకోండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలంలోని నిడగల్లు గ్రామంలో కిడ్నీ బాధితులను ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి ఆ పార్టీ సీతానగరం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చెందక అనిల్ కుమార్, గొర్లి చంటి, వంగల దాలినాయుడు, బంటు శిరీష్, రాజాన రాంబాబు, సిరిపురపు గౌరీ శంకర్, రాజాన బాలు తదితరులు పార్వతీపురం జిల్లాలోని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిడగల్లు, పెద్దమరికి తదితర గ్రామాలు గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం నిడుగల్లు గ్రామానికి సంబంధించి కిడ్నీ వ్యాధి విషయమై తాము ఫిర్యాదు చేయగా ఒక రెండు రోజులు గ్రామంలో సర్వే పేరుతో హడావిడి సృష్టించిన అధికారులు తర్వాత కనిపించలేదన్నారు. దీంతో గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు మృత్యువాత పడుతున్నారన్నారు. తక్షణమే న గ్రామంలోని గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, సర్వే చేపట్టి వ్యాధిగ్రస్తులకు మందులు, ఆర్థిక సహాయం చేయాలన్నారు. డయాలిసిస్ సమస్యలను తీర్చాలన్నారు. పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలన్నారు. క్వారీల క్రషర్ బుగ్గి వలన కూడా ప్రమాదం ఉందన్నారు. తక్షణమే సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. అలాగే పెద మరికి పంచాయతీలోని పెదమరికి, చిన్నమరికి, చందలంగి, కొత్తూరు తదితర గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని, ఆ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి లేకుండా చేయాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ, మైనింగ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు చర్యలపై ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## డి.టి.ఓ గణేష్ మృతికి నివాళి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం జిల్లా ఖజానా శాఖాధికారి ఎస్.ఆర్.కె.గణేష్ మృతి పట్ల పార్వతీపురం జిల్లా ఖజానా శాఖ అధికారులు, సిబ్బంది సోమవారం నివాళులు అర్పించారు. పార్వతీపురం జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో జిల్లా ఖజానా అధికారి ఎ. మన్మథ రావు నేతృత్వంలో సహాయ ఖజానా అదికారి కె. శ్రీనివాసరావు, ఇతర అధికారులు, సిబ్బంది గణేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసారు. డి.టి.ఓ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. డి.టి.ఓ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు.

## స్పందన" లో 178 అర్జీలు స్వీకరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోమవారం కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచీ జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ. 178 అర్జీలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికా దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు



**విజయనగరం:** జనవరి 24 న జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండల, జిల్లా స్థాయిలలో వ్యాస రచన, వక్తృత్వ , డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి క్రింద 10 వేలు, రెండవ బహుమతి క్రింద 5 వేలు, మూడవ బహుమతి క్రింద 3 వేల రూపాయల చొప్పున నగదు పారితోషికాన్ని సోమవారం స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సూర్య కుమారి చేతుల మీదుగా అందజేసారు.

### 1,80,000 రూపాయల నగదు రెండు టన్నుల రిలీఫ్ మెటీరియల్‌ను టర్కీ సిరియా భూకంప బాధితులకు పంపించిన గాజువాక ప్రాంత ముస్లింలు

టర్కీ, సిరియా భూకంప బాధితులకు తమ వంతు సహాయాన్ని విశాఖ జిల్లా గాజువాక ప్రాంత ముస్లింలు కేంద్ర ప్రభుత్వానికి అందజేశారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆపన్న హస్తాన్ని స్ఫూర్తిగా తీసుకుని వైజాగ్ గాజువాక ఆల్ ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముస్లింలు 1,80,000 రూపాయల నగదుతోపాటు, రెండు టన్నుల రిలీఫ్ మెటీరియల్ ను కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.స్థానిక గాజువాక అజీమాబాద్ దీనియత్ ట్యూషన్ సెంటర్ వద్ద రిలీఫ్ మెటీరియల్ తో బయలుదేరిన వాహనాలను ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకంప బాధితులను ఆదుకోవడానికి ప్రజలంతా ముందుకు రావాలని కోరారు కార్యక్రమంలో హయాజ్ అలీ, నశీర్, జాఫర్, ఫరూక్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ఎమ్.ఎల్.సి ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి :

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్.ఎల్.సి ఎన్నికలు మార్చి నెలలో జరగనున్నందున అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల కొరకు జిల్లాలో గల అన్ని కార్యాలయాల ఉద్యోగుల వివరాలను వెంటనే పంపాలని ఆదేశించారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను తెలుసుకోవాలన్నారు. గత ఎమ్.ఎల్.సి ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి ఓటర్ల సంఖ్య రెట్టింపు అయినందున జాగ్రత్త వహించి పనిచేయాలన్నారు. ఈ రోజుతో ఎమ్.ఎల్.సి ఓటరు నమోదు గడువు ముగుస్తుందని తెలియజేశారు.

జిల్లాలో మార్చి నెలలో ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. తదుపరి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 175 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె .యస్ విశ్వనాథన్, డీఆర్వో శ్రీనివాస మూర్తి, ఆర్డివో హుస్సేన్ సాహెబ్, జివియంసి అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాత పాలు ఉపయోగం

చాలా మంది తల్లులు పుట్టిన ఆసుపత్రిలో మరియు డిశ్చార్జ్ తర్వాత వారి ముందస్తు శిశువు అవసరాలను తీర్చడానికి తగినంత తల్లి పాలను అందించలేరు. తల్లి స్వంత పాలు శిశువుకు అత్యంత ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నందున, పుట్టిన తల్లి సమర్థవంతమైన చనుబాలివ్వడానికి మద్దతు ఇవ్వడానికి ప్రతి ప్రయత్నం చేయాలి.

తల్లి స్వంత పాలు అందుబాటులో లేనప్పుడు లేదా తగినంతగా లేనప్పుడు, దాత నుండి పాశ్చరైజ్ మానవ పాలను ఉపయోగించవచ్చు. సమయం మరియు ఇంటెన్సివ్ చనుబాలివ్వడం మద్దతుతో తల్లి పాల సరఫరా మెరుగుపడే వరకు దాత పాలను "వంతెన"గా కూడా ఉపయోగించవచ్చు.

దాత మానవ పాలను ఉపయోగించినట్లయితే, అవి ఎంటరల్ ఫీడింగ్‌లను తట్టుకోగలవని భావించిన వెంటనే ముందస్తు శిశువులకు ఇవ్వవచ్చు. దాత మానవ పాల వినియోగాన్ని ఎప్పుడు నిలిపివేయాలి అనేదానికి స్పష్టమైన మార్గదర్శకాలు లేవు, అయితే శిశువు సుమారు 34 వారాల పోస్ట్ మెన్స్ట్రువల్ వయస్సు, 2000 గ్రా బరువు మరియు/లేదా ఆసుపత్రి డిశ్చార్జికి సిద్ధంగా ఉండే వరకు కొనసాగించడం సాధారణ అభ్యాసం.

హేతుబద్ధత దాత పాలు (ప్రత్యేకంగా లేదా తల్లి స్వంత పాలకు అనుబంధంగా అందించబడినప్పుడు) నెక్రోటైజింగ్ ఎంట్రోకోలైటిస్ (NEC) ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు ముందస్తు ఫార్ములాతో పోలిస్తే తినే అసహనంతో సంబంధం కలిగి ఉంటుంది. దీనికి విరుద్ధంగా, న్యూరో డెవలప్‌మెంట్‌పై దాత పాలు యొక్క ప్రయోజనాలు లేదా ఆలస్యంగా ప్రారంభమయ్యే సెప్సిస్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి లేదా ప్రీమెచ్యూరిటీ యొక్క రెటినోపతికి సంబంధించిన ప్రమాదం ప్రదర్శించబడలేదు. పాశ్చరైజేషన్ ప్రక్రియ, బహుళ ఫ్రీజ్-థా సైకిల్స్, కంటైనర్ మార్పులు మరియు సుదీర్ఘ నిల్వ సమయాల కారణంగా దాత పాలు బయోయాక్టివిటీని తగ్గించిందని తల్లి స్వంత పాల యొక్క స్పష్టమైన ప్రయోజనం కోసం వివరణలు.

భద్రత - అకాల శిశువుల హాని కలిగించే వైద్య స్థితి కారణంగా, సరైన పాల సేకరణ, పాశ్చరైజేషన్, నిల్వ మరియు షిప్పింగ్ కోసం భద్రతా నిబంధనలను అనుసరించే ఏర్పాటు చేయబడిన మానవ పాల బ్యాంకు నుండి దాత పాలను ఎల్లప్పుడూ పొందాలి. ఇంటర్నెట్ ద్వారా పొందిన దాత పాలను మరియు/లేదా స్థాపించబడిన పాల బ్యాంకు ద్వారా పాశ్చరైజ్ చేయని వాటిని ఉపయోగించకూడదు.

### శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం సతీమణి చిత్ర పటానికి నివాళులు అర్పించి ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ కుటుంబానికి ప్రగాఢ సంతాపం పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుతెలియజేసారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యులు తలసీల రఘురాం సతీమణి కీ, శే, స్వర్ణకుమారి ఇటీవల మృతి చెందారు. అలజంగి జోగారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడమే కాకుండా సోమవారం విజయవాడ గొల్లపూడిలోని తలశిల రఘురాం నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే జోగారావు స్వర్ణకుమారి చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం రఘురాం ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతినీ ఎమ్మెల్యే తెలియచేయడం జరిగింది.

# మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు, ఎసరు పెట్టే ఏపీ ఎఫ్ ఆర్ సి విధానాన్ని ఉపసంహరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మునిసిపల్ కార్మికులు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు కు ఎసరు పెట్టె ఎ పి ఎఫ్ ఆర్ సి విధానాన్ని వెంటనే ఉపశమహరించుకోవాలని పార్వతీపురం మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి జి వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 2022 జూలై 11 నుండి 15వ తేదీ వరకు జరిగిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్న పాత విధానాన్ని కొనసాగించాలని ఈ కొత్త హాజరు విధానం ద్వారా ఎవరు సెల్ ఫోన్లో వారు స్వయంగా ప్రభుత్వ నిర్ణయించిన ప్రదేశంలో నిలబడి ఫోటో తీసి ప్రభుత్వం తయారు చేసిన యాప్ ద్వారా హాజరు పంపించాలి. మన మున్సిపల్ కార్మికుల్లో అత్యధికమంది అసలే చదువు రానివారు అందులోను అత్యధిక మందికి సొంత స్మార్ట్ ఫోన్స్ లేవు పైగా ప్రభుత్వ నిర్ణయించిన యాప్ డౌన్లోడ్ చేసుకుని పంపించగలిగే అనుభవం అసలే లేనివారు అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకొని హాజరు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులను వీధులపాలు చేయడమే అని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా తన ఫోటో తాను తీసుకొని పంపించకపోతే తాను రోజంతా పనిచేసిన వృధా కిందే లెక్క ఎందుకంటే సక్రమంగా ఫోటో పంపకపోతే ఆ కార్మికుని హాజరు పడదు హాజరు పడకపోతే జీతం కట్ అవుతుంది. వరుసగా నాలుగో లేక ఐదు రోజులు హాజరు పడకపోతే పని దొంగ కింద లెక్క గట్టి ఉద్యోగం ఊడబీకే ప్రమాదం ఉంది ఈ కొత్త విధానం పూర్తిగా అమలు అయితే పండగలో ఇతర సెలవులకు కూడా అమలు కావు కార్మికులు బానిసల్లాగా పని చేయాల్సి ఉంటుంది ఎంతటి ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్న ఈ నూతన హాజర విధానం ఏపీ ఎఫ్ ఆర్ సి మున్సిపల్ లో సిబ్బంది ఒప్పంద కార్మికులకు ఉరుతాడు లాంటిదే ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మన్యం జిల్లా కమిటీ కోరుతున్నది అని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింహాచలం, ఎం. శివ రాజేషు, వరదరాజు, పోపులమ్మ, నీలమ్మ సంతోష్ది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో తల్లి పాల నిధిని ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో తొలిసారిగా కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో తల్లి పాల నిధిని ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకమని..ఈ తల్లి పాల నిధి ద్వారా నవజాత శిశువులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. సోమవారం ఉదయం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పిల్లల వార్డులో ఏర్పాటుచేసిన తల్లి పాల నిధిని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. ధరిత్రి, సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులు, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత డాక్టర్స్, ఇంజక్షన్స్ చూసి భయపడే చిన్నారులకు వారిలోని భయాన్ని తొలగించే నిమిత్తం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో లక్ష రూపాయలతో వార్డుల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు, చక్కని వాల్ పెయింటింగ్స్ ను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ధాత్రి లాక్టేషన్ మేనేజ్మెంట్ యూనిట్ (సీఎల్ఎంసీ) ను సుషేనా, ఎన్.సీ.సీ, ఇతర స్వచ్ఛంద సంస్థల సీఎస్ఆర్ నిధుల రూ. 50లక్షలతో తల్లి పాల నిధిని కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది ఏపీలోనే మొట్టమొదటిసారిగా జీజీహెచ్ లో ప్రారంభించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని కలెక్టరు తెలిపారు. తొమ్మిది నెలల క్రితం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులతో ఎంవోయూ చేసుకోవడం జరిగిందన్నారు. మెదటి ఆరు నెలలు తల్లి పాలు శిశువుకు మంచి ఆరోగ్యం, వ్యాధినిరోధక శక్తిని ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు వివిధ కారణాల వల్ల తల్లి పాలు లేని, ఎన్ఐసీయూలో చికిత్స పొందే శిశువులకు డబ్బా పాలు పట్టించేవారమని, ఇటువంటి సమస్యలను అదిగిమించేందుకు ఈ తల్లి పాల నిధి ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టరు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన తల్లి పాల నిధి ద్వారా ఆరోగ్యవంతమైన తల్లుల నుంచి పాలు సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన పాలను ల్యాబ్ కు పంపించి పరీక్షలు పూర్తయిన అనంతరమే శిశువులకు అందివ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారుగా 80 తల్లి పాల నిధులు మాత్రమే ఉన్నాయని, గర్భిణీ స్త్రీలు, బాలింతలతో ఎక్కువగా సత్ సంబంధాలు ఉన్న పారా మెడికల్ సిబ్బంది, నర్సులు తల్లిపాల నిధిపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టరు తెలిపారు.తల్లి పాల నిధి ఏర్పాటుకు కృషిచేసిన జిజిహెచ్ వైద్య బృందాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ ప్రతినిధులను కలెక్టరు కృతికా శుక్లా సత్కరించారు. అనంతరం అనాధలకు, జిజిహెచ్ లో పేదలకు బట్టలు అందించే నిమిత్తం కాకినాడ ఐఎంఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బట్టల సేకరణ బాక్సును కలెక్టరు ప్రారంభించారు. కార్యక్రమంలో సుషేనా ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. దుర్గాప్రసాద్, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి డా.సంతోష్ కుమార్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.సంకురాత్రి చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. శాంతి ప్రభ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి. హేమలతాదేవి, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహారావు, రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఆర్ఎంవో డా. అనిత, జీజీహెచ్ పిల్లల వార్డు విభాగ అధిపతులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నేడు స్వామి వారి హుండీ లెక్కింపు



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి హుండీలను నేడు లెక్కించనున్నట్లు సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి.హరిసూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ఫిబ్రవరి 14వ తేది మంగళవారం ఉదయం 08.00గం.లకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనువంశిక ధర్మకర్త, అర్చకులు, భక్తులు మరియు గ్రామపెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# అంగన్వాడీ పిల్లలకు సామాగ్రి వితరణ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు పరిధి అంబేద్కర్ కోలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి ఆ ప్రాంతానికి చెందిన వాలంటీర్ వరలక్ష్మి తన సొంత నిధులతో పిల్లలకు అవసరమైన సామాగ్రి వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని ఆయన చేతులమీదుగా అంగన్వాడీ టీచర్ ఉమామహేశ్వరికి అందజేశారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల అలనాపాలన చూస్తూ సొంత పిల్లలవలే చూసుకుంటూ వారిని సంరక్షిస్తున్న టీచర్ లను, ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఒక వాలంటీర్ గా విధులు నిర్వహిస్తూ మరో పక్క సామాజిక బాధ్యతగా సహకారం అందిస్తున్న వరలక్ష్మిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేరు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, సత్య, కోట్యాడ సంతోషి, కొయ్యన్న పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 106 వ రోజు విజయవాడ కి చెందిన కీ॥శే॥ కొత్తపల్లి రాఘవరావు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కొత్తపల్లి హనుమంతరావుఅందించిన సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

# హైదరాబాద్ డ్రగ్స్ సరఫరాలో ఆఫ్రికన్ల దే అగ్రస్థానం



డ్రగ్స్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. విదేశాలకు చెందిన చాలా మంది దేశంలో అక్రమంగా చొరబడుతూ డ్రగ్స్ సంస్కృతిని విస్తరింపజేస్తున్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో ఓ ముఠాగా ఏర్పడి విద్యార్థులకు డ్రగ్స్ ను విక్రయిస్తున్నారు. ఇలాంటివారిలో నైజీరియన్లులే అధికంగా దేశంలోకి చొరబడుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

అయితే వీరి కార్యకలాపాలు ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉన్నట్లు పోలీస్ వ్యవస్థలోని ఫారినర్స్ విభాగానికి చెందిన అధికారులు వెల్లడిస్తున్నారు. స్టూడెంట్ పేరిట వీసాలు తీసుకొని ఇక్కడికి వచ్చిన వారు వారి గడువు పూర్తయినా ఇక్కడే మకాం వేస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్లే వీరి ఆగడాలకు కళ్లెం వేయలేకపోతున్నారని అనుకుంటున్నారు.

కొన్ని రోజుల కిందట పోలీసులు నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో నైజీరియాకు చెందిన వారు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. వారి వీసా గడువు పూర్తయినా ఇంకా ఇక్కడే ఉండిపోయారు. వీరంతా డ్రగ్స్ విక్రయించడానికే పలు ప్రాంతాలు తిరుగుతున్నట్లు సమాచారం. అయితే ఆ తరువాత కార్డెన్ సెర్చ్ లు జరపకపోవడంతో పాటు గడువు తీరిన వీసాలపై సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల డ్రగ్స్ అమ్మేవారు రెచ్చిపోతున్నారు.

విదేశాల నుంచి భారత్ కు ప్రతీ సంవత్సరం 8 కోట్లమంది వస్తున్నారు. ఇందులో 50 లక్షలకు పైగా హైదరాబాద్ లోనే దిగుతున్నారు. వీరంతా స్టూడెంట్స్ మెడికల్ వీసాలపై ఎంట్రీ ఇస్తున్నారు. కానీ ఆ తరువాత వీరు చట్ట విరుద్ధ పనులు చేస్తున్నారు. ఇలాంటి వారిలో ఆఫ్రికన్ దేశాలైన నైజీరియా సుడాన్ సోమాలియా ఘనా దేశాలకు చెందిన వారే ఎక్కువగా ఉండడం గమనార్హం.

వీరంతా హైదరాబాద్ లోని లంగర్ హౌస్ మోహిదీ పట్నం రాజేంద్ర నగర్ బండ్ల గూడ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్ పై అప్పుడప్పుడు పోలీసులు హల్ చల్ సృష్టిస్తున్నా నిరంతరం దీనిపై నిఘా లేకపోవడం ద్వారా వీరి దందా పెరిగిపోతుంది. కొందరిని అరెస్టు చేసినా వారు రాజకీయ అండతో పోలీసుల నుంచి తప్పించుకుంటున్నారు. వీరి కోసం స్పెషల్ బ్రాంచ్ విభాగం ఏర్పాటు చేసిన కంటితుడుపు చర్చలేనని విమర్శిస్తున్నారు. అయితే ఎయిర్ పోర్టులోనే వీరు దేశానికి ఎందుకు వస్తున్నారు? ఎన్ని రోజులు ఉంటారు? అనే వివరాలను ఆయా విభాగాలకు పంపించాల్సి ఉంటుంది. కానీ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో చాలా మంది వీసాలు గడువు తీరినా దేశంలోనే నివసిస్తున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు.

# 15న అల్బెండజోల్, డి.ఇ.సి మాత్రల పంపిణీ




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అల్బెండజోల్, డి ఇథైల్ కార్బమజైన్ సిట్రెట్ (డి.ఇ.సి) మాత్రల పంపిణీ కార్యక్రమం ఈ నెల 15వ తేదీన జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. నులిపురుగులు, ఏలిక పాముల నివారణకు, తద్వారా సంభవించే రక్త హీనత నివారణకు అల్బెండజోల్, డి.ఇ.సి మాత్రలు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్, డి.ఇ.సి మాత్రల పంపిణీపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మందుల పంపిణీ పక్కాగా జరగాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. 15వ తేదీన మందులు తీసుకోని వారికి 16, 17 తేదీల్లో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. 2 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు వంద మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర ఒకటి, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని ఆయన సూచించారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు రెండు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్రలు రెండు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని, 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మూడు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర మూడు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలలో శత శాతం మాత్రలు పంపిణీ జరుగుటకు జిల్లా విద్యా శాఖ అధికారి అందరు ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయాలని, అంగన్వాడీ, వసతి గృహాలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, మున్సిపాలిటీలలో శత శాతం మాత్రలు పంపిణీ జరుగుటకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రలు వేయరాదని అన్నారు. ఆహారం తీసుకున్న తర్వాత మాత్రమే మాత్రలు వేయాలని, ఖాళీ కడుపుతో మాత్రలు తీసుకోరాదని ఆయన పేర్కొన్నారు. మాత్రల వలన ప్రయోజనం కలుగుతుందని, దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. మాత్రలు వేసుకొన్న అనంతరం ఆరోగ్యంలో మార్పులు, అస్వస్థత కలుగుతున్నట్లు సందేహం కలిగితే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి విజయనగరం, పశ్చిమ గోదావరి జిల్లాలలో నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పు ఎక్కువగా తింటే ఈ సమస్యలు తప్పవు




ఉప్పు మన రోజువారీ జీవితంలో ఓ భాగం. శరీరంలో ఖనిజాల సమతుల్యతని కాపాడుకోవడానికి ఉప్పు ముఖ్యమైనది. మానవ శరీరంలోని ప్రతి కణానికి ఉప్పు చాలా అవసరం. ఉప్పు ఎముకలకి మంచిది. అదే విధంగా సరైన విధంగా రక్తప్రసరణ, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఉప్పు హెల్ప్ చేస్తుంది. దీని వల్ల మరెన్నో లాభాలు కూడా ఉన్నాయి. అయితే, ఇన్ని లాభాలు ఉన్న ఉప్పుని ఎక్కువగా తీసుకోవడం వల్ల అంత కంటే ఎక్కువగా నష్టాలున్నాయని చెబుతున్నారు

**ఎన్నిరకాల ఉప్పులు..** కొన్ని ఉప్పు రకాలు అయోడిన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి కలయికతో తయారవుతాయి. సాధారణంగా టేబుల్ సాల్ట్ అయోడిన్‌తో తయారవుతుంది.

సాధారణంగా ఉప్పు చాలా రకాలుగా ఉంటుంది. రాళ్ళ ఉప్పు, నిమ్మ ఉప్పు, పింక్ సాల్ట్, టేబుల్ సాల్ట్ ఇలా చాలా రకాలుగా ఉంటుంది. రాళ్ళ ఉప్పుని ప్రాసెస్ చేసి టేబుల్ సాల్ట్‌లా తయారు చేస్తారు. దీని వల్ల కొన్ని పోషకాలు పోతాయి.

**ఉప్పు ఎలా తయారవుతుంది..** సహజంగా దొరికే సముద్రపు ఉప్పుని 1200 డిగ్రీల ఫారెన్ హీట్ వద్ద వేడి చేసి తయారు చేస్తారు. ఉప్పుని వేడి చేసిన ప్పుడు అందులోని ముఖ్య ఖనిజాలు దూరమై అది టేబుల్ సాల్ట్‌గా మారుతుంది.

**టేబుల్ సాల్ట్‌లో..** సాధారణంగా మార్కెట్లో దొరికే ఉప్పులో సింథటిక్ కెమికల్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అంతమంచివి కావు. కొన్నిసార్లు విషపూరితంగా కూడా మారతాయి.

ఉప్పులో సహజ అయోడిన్ అనేది ప్రాసెస్ చేసినప్పుడు వెళ్ళిపోతుంది. దీంతో థైరాయిడ్ సమస్యలు వస్తాయి. జీవక్రియ సమస్యలు ఎదురవుతాయి. కొంతమంది అయితే, ఉప్పు తయారు చేసేటప్పుడు సింథటిక అయోడిన్‌ని కలుపుతున్నారు.

**రంగు..** సహజంగా దొరికే ఉప్పు తెల్లగా ఉండదు. దీనిని ప్రాసెస్ చేసి బ్లీచ్‌తో కలర్ వేసి అమ్ముతున్నారు.

సాధారణ టేబుల్ సాల్ట్ తినడం వల్ల కణజాలంలో అదనపు ద్రవం ఏర్పడి గౌట్, కిడ్నీలో రాళ్ళు, పిత్తాశయంలో రాళ్ళు, ఆర్థరైటిస్, రుమాటిజంకు కారణమవుతుంది.

**ఫుడ్ ఐటెమ్స్‌లో..** కేవలం ఉప్పు తగ్గిస్తే సరిపోదు. కొన్ని రకాల ఫుడ్ ఐటెమ్స్‌లో ఉప్పు శాతం ఎక్కువగా ఉంటుంది. బ్రెడ్స్, సాస్, మసాలాలు, చిప్స్, సూప్స్, ఇలాంటి ఫుడ్ ఐటెమ్స్ అన్నింటిలోనూ ఉప్పు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.

**సమస్యలు..** టేబుల్ సాల్ట్‌లో ఎక్కువగా ప్రిజర్వేటివ్స్ ఉంటాయి. అవి అసలు ఉండకూడదు. అల్యూమినియం హైడ్రాక్సైడ్ సాధారణంగా ఉప్పులో వాడతారు. ఇది అల్జీమర్స్ వ్యాధికి కారణమవుతుంది.

వాపు, కాలేయ సమస్య, రక్తపోటు, గుండెజబ్బులు, కండరాల తిమ్మిర్లు, పక్షవాతం, హార్ట్ ఫెయిల్యూర్, ఎడెమా, పీఎమ్ఎస్, డిప్రెషన్ వంటి సమస్యలు ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల వస్తాయి.

టేబుల్ సాల్ట్ అనేది ఎంత తగ్గిస్తే అంత మంచిది. మీ శరీరాన్ని ఉప్పుకి అలవాటు పడకుండా కూడా చూసుకోవడం మంచిది.

**గుండె సమస్యలు..** సాధారణంగా ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఈ హైపర్ టెన్షన్ కారణంగా గుండెసమస్యలు వచ్చే రిస్క్ పెరుగుతుంది. ఈ పరిస్థితిలో మీ గుండె మీ శరీరమంతటా రక్తాన్ని పంప్ చేయలేకపోతుంది.

అయితే, సహజంగా సముద్రపు ఉప్పు టేబుల్ సాల్ట్‌తో పోల్చితే మంచిది. ఇందులోని ఖనిజాలు.. మన సోడియం, పొటాషియం నిష్పత్తులను బ్యాలెన్స్ చేసి హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఎలక్ట్రోలైట్ సమతుల్యతని కాపాడతాయి.

**థైరాయిడ్..** నిజమైన ఉప్పు మనం తినే ఆహారం నుండి పోషకాలను సేకరించే సహాయపడే జీర్ణ ఎంజైమ్స్‌ని పెంచుతుంది. వీటితో పాటు థైరాయిడ్, ఇమ్యూనిటీ, అడ్రినల్ పనితీరును మెరుగుపరిచే ఖనిజాలు కూడా సముద్రపు ఉప్పులో ఉంటాయి.

**అతిగా వద్దు...** అయితే, రాళ్ళ ఉప్పు మంచిది కదా అని ఎక్కువగా తినకపోవడమే మంచిది. సరైన మోతాదులోని తినాలి. ఎక్కువగా తింటే లేనిపోని సమస్యలు వస్తాయి.

# దోసకాయలు ఇలా తీసుకుంటే బరువు తగ్గుతారు

తింటూనే బరువు తగ్గడం.. అబ్బా.. ఈ మాట వినడానికే ఎంత బావుందో కదా.. నిజమండి బాబూ.. హాయిగా కొన్ని పదార్థాలను తింటూనే బరువు తగ్గొచ్చు. అయితే, ఏ ఫుడ్స్ తినాలనే విషయం తెలిసుండాలి. అప్పుడే మీరు కోరుకున్న విధంగా బరువు తగ్గుతారు. అందులో ఒకటే దోసకాయ. దోసకాయ తినడం వల్ల బరువు తగ్గుతారని హెల్ప్ అవుతుందని అనుకున్న విధంగా హెల్దీ వెయిట్‌ని మెంటెయిన్ చేయగలుగుతారని చెబుతున్నారు.

**దోసకాయలోని పోషకాలు..** నీరు ఎక్కువగా ఉండి నాన్ స్టార్చీ కూరగాయల్లో దోసకాయ ఒకటి. నిజం చెప్పాలంటే ఇది ఒక పండు. గుమ్మడికాయలు, పుచ్చకాయలు, దోసకాయలు ఇవన్నీ ఒకే కుటుంబానికి చెందినవి. దోసకాయలో విటమిన్స్ ఎ, సి, కె, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, కాల్షియం వంటి మినరల్స్ ఎక్కువగా ఉన్నాయి. విటమిన్స్, ఖనిజాలతో పాటు ఫ్లేవనాయిడ్స్, లిగ్నాన్స్, ట్రైటెర్పెనెస్ వంటి ఫైటో న్యూట్రియెంట్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి.

**రెండు రకాల దోసకాయలు..** అయితే, దోసకాయలు రెండు రకాలు ఉంటాయి. ఒకటి కూర దోసకాయ, రెండోది కీరా దోసకాయ. కూర దోసకాయ గుండ్రంగా గుమ్మడికాయలానే ఉన్నప్పటికీ చిన్నగా ఉంటాయి. ఇక కీర దోసకాయ పొడుగ్గా సొరకాయల్లా ఉంటాయి.

**దోసకాయలతో డిషెష్..** కూర దోసకాయలతో చాలా మంది కూరలు వండుకోవడం, పప్పుల్లో వేసుకోవడం చట్నీల్లో వేసుకోవడం లాంటివి చేస్తే.. కీర దోసకాయలతో సలాడ్, రైతా, అలానే కట్ చేసి తినడం వంటివి చేస్తారు. ఈ దోసకాయకి ఆ దోసకాయ ప్రత్యేక గుణాలు ఉండి బరువు తగ్గేందుకు హెల్ప్ అవుతుంది.


**తినే ఫుడ్ బట్టి గ్లూకోజ్..** మనం తీసుకునే ఆహారాన్ని బట్టి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అది ఎంత త్వరగా, ఎక్కువగా పెంచుతుందనేది ఆ ఫుడ్ గ్లైసెమిక్ ఇండెక్స్ నిర్ణయిస్తుంది. ఎక్కువ GI ఉన్న ఫుడ్స్ త్వరగా షుగర్ స్పైక్‌ని చూపుతాయి. ఈ కారణంగానే షుగర్ పేషెంట్స్, బరువు తగ్గాలనుకునేవారికి కొన్ని విషయాలు ఉంటాయి.

**బరువు తగ్గడం..** దోసకాయల్లో తక్కువ GI ఉంటుంది. ఇందులో కేవలం 15 GI ఉంటుంది. దీని వల్ల షుగర్ పేషెంట్స్‌కి మంచి జరగడమే కాకుండా బరువు తగ్గడానికి చాలా హెల్ప్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దోసకాయల్లో కేలరీలు తక్కువగా ఉండి.. పోషకాలు ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గేందుకు ఈ దోసకాయల్ని తింటే హెల్ప్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

**క్యాన్సర్ నివారించేందుకు..** దోసకాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్స్ నివారించి, గుండె సమస్యలు రాకుండా చేస్తాయి. దోసకాయల్లో సిలికా ఉంటుందని ఎంత మందికి తెలుసు. దీని వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా కీళ్ళ బంధన కణజాలం బలోపేతం అవుతుంది. ఈ కారణంగా గౌట్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

**మలబద్ధకం దూరం..** దోసకాయల్లోని ఎక్కువగా ఉండే నీటి కంటెంట్, ఫైబర్, టాక్సిన్స్‌ని బయటికి పంపేందుకు మలబద్ధకాన్ని దూరం చేసేందుకు సాయపడుతుంది దీనికి కారణంగా బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

**వచ్చే సమస్యలు..** దోసకాయలు తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ, దాంతో పాటు కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. అవేంటంటే.. దోసకాయలు, ఇతర పుచ్చకాయల్లానే కుకుర్బిటాసిన్ అనే



సమ్మేళనాన్ని కలిగి ఉంటాయి. దీని కారణంగా రుచి చేదుగా ఉంటుంది. ఒకేసారి ఎక్కువగా తింటే గ్యాస్, అసిడిటీ, అజీర్ణ సమస్యలు వస్తాయి.

**డీహైడ్రేషన్..** రీహైడ్రేట్ అవ్వాలని తినేవారు.. ఎక్కువగా వీటిని తినడం వల్ల ఎక్కువగా మూత్రవిసర్జన జరిగి చివరికి ఎలక్ట్రోలైట్ ఇన్‌బ్యాలెన్స్ జరిగి డీహైడ్రేషన్‌కి దారి తీయొచ్చు. అందుకే.. గర్భధారణ సమయంలో వీటిని తగ్గించడం మంచిది.

**అలర్జీ..** కొంతమందికి దోసకాయలు తింటే పడవు. వారికి స్కిన్ అలర్జీ, జీర్ణ సమస్యలు వస్తాయి. అలాంటివారు దీనికి దూరంగా ఉంటేనే మంచిది. దీనిలోని సమ్మేళనాలు ఆరోగ్య సమస్యల్ని ఎక్కువ చేస్తాయి.

**అందరికీ ఒకేలా..** అయితే, ఇవన్నీ కూడా అందరికీ కూడా ఒకేలా ఉండవు. పరిస్థితి ఒకరి నుంచి ఒకరికి మారుతుంది. ఇది వ్యక్తిపై ఆధారపడి ఉంటుంది. ఒకరికి సూట్ అయ్యే ఫుడ్ మరొకరికి పడకపోవచ్చు. కాబట్టి, దోసకాయలు తిన్నప్పుడు మీలో జరిగే మార్పులను మీకు మీరుగా గమనించి తినొచ్చు..

**ఎలా తినొచ్చు..** చాలా మంది దోసకాయలు ఎలా తినాలో తెలియక తికమక పడుతుంటారు. అలాంటి వారు మధ్యాహ్న టైమ్‌లో స్నాక్‌గా తినొచ్చు.

రైతా చేసుకుని దీనిని తినడం చాలా మంచిది. నీటిలో నిమ్మరసం కలిపి అందులో ఈ ముక్కలు వేసి తాగొచ్చు. జ్యూస్‌లా చేసుకుని అందులో కలబంద వేసుకుని తాగొచ్చు.

# బచ్చలికూర తింటున్నారా..?



బచ్చలికూర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ ఆకుకూరలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో విటమిన్ సీ, ఏ, కె, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, సెలీనియం, నియాసిన్, ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకుల్లో కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్ కూడా ఉంటాయి. ఈ పోషకాలు.. అనారోగ్యాలు మన దరిచేరకుండా రక్షిస్తాయి. వారానికి ఒకసారైనా.. బచ్చలికూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఎనిమియా నుంచి రక్షిస్తుంది..** బచ్చలికూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తహీనత ఉన్నప్పుడు దేనిమీదా దృష్టిపెట్టలేం. అసహనం, చికాకు వేధిస్తాయి. ఎనీమియాతో బాధపడేవారు.. బచ్చలికూరను తరచుగా తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

**కంటి చూపుకు మంచిది..** బచ్చలికూరలో.. విటమిన్ ఏ మెండుగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు.. బచ్చలికూర తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. బచ్చలికూరలోని ల్యూటిన్ కంటి చూపుకు.. సహాయపడే రెటీనాను మెరుగుపరుస్తుంది.


**గుండె ఆరోగ్యంగా..** బచ్చలి కూరలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే..ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో ఆస్కార్బిక్ యాసిడ్, నియాసిన్, టోకోఫెరోల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా మెండుగా ఉంటాయి. బచ్చలి కూరలో అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు మృదుత్వ లక్షణాలు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది, హైపర్‌టెన్షన్, కార్డియాక్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**హైడ్రేట్‌గా ఉంచుతుంది..** వంద గ్రాముల బచ్చలి కూరలో 92.5 గ్రాముల నీరు ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి, డీహైడ్రేషన్ నుంచి తగ్గించడానికి సహాయపడుతుంది. బచ్చలికూరలో క్లోరిన్ ఉంటుంది. ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్‌లను నిర్వహించడానికి సోడియం, పొటాషియం కణాలతో పని చేస్తుంది. ఇది శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడుతుంది.

**జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది..** బచ్చలికూర జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది మలబద్ధకానికి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. పీచు ఎక్కువ కనుక జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉంటుంది. బచ్చలికూర మీ డైట్‌లో చేర్చుకుంటే.. గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. బచ్చలికూర కాండంలో జీర్ణవ్యవస్థకు మేలు చేసే జిలాటినస్ ఉంటుంది. ఇది డయేరియా సహా, జీర్ణ రుగ్మతుల చికిత్సలో సహాయపడుతుంది.

**వృద్ధాప్య ఛాయలు దూరం చేస్తుంది..** బచ్చలి కూర ఫ్రీరాడికల్ కణాల విడుదల అదుపులో ఉంచుతుంది. దీని కారణంగా కణాలకు జరిగే నష్టాన్ని తగ్గిస్తుంది. బచ్చలికూర తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే.. అకాల వృద్ధాప్యం రాకుండా ఉంటుంది.

# అధిక రక్తపోటు అంటే ఏమిటి?



ప్రస్తుతం చాలా మందికి రక్తపోటు సమస్యతో హార్ట్ అటాక్ తో చాలా మంది చనిపోతున్నారు. ఒక వ్యక్తి శరీరంలో రక్తపోటు అనారోగ్య స్థాయికి పెరిగినప్పుడు అధిక రక్తపోటు ఏర్పడుతుంది. కానీ మనలో చాలా మందికి రక్తపోటు సమస్యలు ఉన్నాయని తెలియదు. ముఖ్యంగా మనకు అధిక రక్తపోటు ఉన్నట్లయితే, మనం సాధారణంగా లక్షణాలను గమనించము. తరచుగా దీని లక్షణాలు మనం రోజూ ఎదుర్కొనే కొన్ని సమస్యలే. కాబట్టి అధిక రక్తపోటు సమస్యను పరీక్షల ద్వారానే తెలుసుకోవచ్చు.

అధిక రక్తపోటు సమస్యను చికిత్స చేయకుండా వదిలేస్తే, అది రక్తనాళాలను దెబ్బతీస్తుంది మరియు మెదడు, గుండె, కళ్ళు మరియు మూత్రపిండాలు వంటి ముఖ్యమైన అవయవాలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎప్పటికప్పుడు వైద్యుడిని సందర్శించి రక్తపోటును తనిఖీ చేయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మీరు 30 ఏళ్ల పైబడిన వారైతే, మీరు తప్పనిసరిగా తనిఖీ చేయించుకోవాలి.

గుండెపోటు అధిక రక్తపోటు ధమనులను దెబ్బతీస్తుంది మరియు అవి నిరోధించబడి గుండె కండరాలకు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది, ఫలితంగా గుండెపోటు వస్తుంది.

పక్షవాతం అధిక రక్తపోటు తీవ్రమైతే, అది సులభంగా మెదడులోని రక్తనాళాలను అడ్డుకుంటుంది మరియు స్ట్రోక్‌కు కారణమవుతుంది. కొన్నిసార్లు అడ్డుపడటం వల్ల మెదడులోని రక్తనాళాలు పగిలిపోతాయి.

గుండె ఆగిపోవుట అధిక రక్తపోటు యొక్క పెరిగిన పనిభారం గుండె పెద్దదిగా మారుతుంది మరియు శరీరంలోని మిగిలిన భాగాలకు రక్తాన్ని సరఫరా చేయలేకపోతుంది. ఫలితంగా గుండె వైఫల్యం.

కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం అధిక రక్తపోటు మూత్రపిండాల చుట్టూ ఉన్న ధమనులను దెబ్బతీస్తుంది మరియు రక్తాన్ని ఫిల్టర్ చేసే మూత్రపిండాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది.

దృష్టి కోల్పోవడం అధిక రక్తపోటు కళ్లలోని రక్తనాళాలపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది మరియు వాటిని దెబ్బతీస్తుంది, కళ్ళు ఒత్తిడికి గురవుతుంది మరియు దృష్టిని కోల్పోతుంది.

ఆంజినా అధిక రక్తపోటు దీర్ఘకాలం కొనసాగితే, అది గుండె జబ్బులు లేదా మైక్రోవాస్కులర్ వ్యాధికి దారి తీస్తుంది. ఒక సాధారణ లక్షణం ఆంజినా లేదా ఛాతీ నొప్పి.

పరిధీయ ధమని వ్యాధి అధిక రక్తపోటు వల్ల అథెరోస్క్లెరోసిస్ వస్తుంది. ఈ పరిస్థితి కాళ్లు, చేతులు, పొట్ట మరియు తలలోని ధమనులను సంకుచితం చేస్తుంది, దీని వలన నొప్పి లేదా విపరీతమైన అలసట వస్తుంది.

# కేవలం చిటికెడు పసుపుతో ఆ సమయంలో వచ్చే నొప్పికి చెక్ పెట్టండి



మీ వంటగదిలో కనిపించే సుగంధ ద్రవ్యాలు ఔషధం కంటే తక్కువ కాదు. ఆ సుగంధ ద్రవ్యాలలో ఒకటి పసుపు, ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. పసుపు వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ఆయుర్వేదంలో చెప్పబడింది. పసుపు మన ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, అనేక రకాల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో పసుపు కలిపి తాగడం వల్ల శరీరంలోని అనేక రకాల నొప్పులు నయమవుతాయని మీకు బహుశా తెలిసి ఉంటుంది. అయితే పసుపును బొడ్డుపై పూయడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు లభిస్తాయి. ఇలా చేయడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. పీరియడ్స్‌లో వచ్చే నొప్పి తగ్గుతుంది. వైరల్ వ్యాధులు దూరంగా ఉంటాయి.

మీరు 1-2 గంటలు విశ్రాంతి తీసుకోబోతున్నప్పుడు, మీరు నాభిలో పసుపు రాయవచ్చు. ఈ విధంగా మీ శరీరం నాభి ద్వారా పసుపు లక్షణాలను గ్రహిస్తుంది. నాభిలో పసుపును పూయడానికి ఉత్తమ సమయం రాత్రిగా పరిగణించబడుతుంది. దీని కోసం మీరు రాత్రి పడుకునే ముందు నాభిలో పసుపు రాసుకుంటే మంచిది. పసుపును నాభిలో పూయడం వల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పీరియడ్స్ నొప్పి తగ్గుతుంది:** చాలా మంది స్త్రీలకు పీరియడ్స్ సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుంది. అయితే, పీరియడ్స్ సమయంలో కడుపునొప్పి, తిమ్మిర్లు సర్వసాధారణం, మహిళలు ఈ సమస్య నుండి బయటపడటానికి వారి నాభికి పసుపు రాస్తే మంచిది.

**కడుపు మంట:** పసుపులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అజీర్ణం లేదా మలబద్ధకం వల్ల వచ్చే పొత్తికడుపు నొప్పి , ఉబ్బరం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందుకోసం కొబ్బరినూనె, పసుపు కలిపి నాభిలో రాయాలి.


**జీర్ణక్రియకు మంచిది:** పసుపు కూడా ఫైబర్ గొప్ప మూలం, ఇది ఆహారం సరైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీన్ని నాభిలో రాసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసి కడుపునొప్పి, అజీర్తి సమస్య కూడా దూరమవుతుంది.

# ఎండాకాలం వచ్చేస్తోంది. ఈ సీజన్ లో పుచ్చకాయ తినడం వల్ల ప్రయోజనాలెన్నో..!!

వేసవికాలం వచ్చేస్తోంది. ఈ సీజన్ లో పుచ్చకాయలు విరివిరిగా లభ్యం అవుతాయి. ఈ పండులో 92శాతం నీరు ఉంటుంది. ఎండాకాలంలో ఈ పుచ్చకాయను తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. శరీరానికి చాలా శక్తి వస్తుంది. పుచ్చకాయలోని పొటాషియం, ఐరన్, కాల్షియం, రాగి, మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్లు బి 1, బి 6, సి, డి, లైకోపీన్ వంటి పోషకాలు ఉంటాయి. అందుకే ఈ పండు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అంతేకాదు ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ ఎండ వేడిమి నుంచి రక్షిస్తాయి. శరీరం డీ హైడ్రేషన్ కు గురికాకుండా కాపాడుతాయి. అంతేకాదు పుచ్చకాయ బరువును తగ్గించడంలోనూ సహాయపడుతుంది. పుచ్చకాయలో నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల డీ హైడ్రేషన్ నివారిస్తుంది. శరీరాన్ని నిరంతరం హైడ్రేట్ గా ఉంచుతుంది. అందుకే వైద్యులు వేసవిలో పుచ్చకాయను ఎక్కువగా తినాలని సూచిస్తారు.

**సరైన ఎంపిక:** వేసవి ప్రారంభం అవ్వగానే రోడ్లపై, మార్కెట్లో పుచ్చకాయలు కనిపిస్తుంటాయి. చాలా మంది పచ్చగా కనిపించే పుచ్చకాయలను కొంటుంటారు. తాజాగా ఉంటాయనుకుంటారు. కానీ అలాంటి కాయలు పూర్తిగా పండక..చప్పగా ఉంటాయి. నిజానికి పూర్తిగా పండిన పుచ్చకాయ ముదురు పచ్చరంగులో ఉంటుంది. అలాంటి పుచ్చకాయలే రుచిగా ఉంటాయి.

**పరిమాణంతో సంబంధం లేదు** పుచ్చకాయ



పెద్దగా ఉంటే బాగుంటుందని అపోహ పడతారు. కానీ అది నిజం కాదు. పుచ్చకాయ రుచికి దాని పరిమాణానికి ఎలాంటి సంబంధం ఉండదు. కాయ ఏ పరిమాణంలో ఉన్నా సరే పట్టుకున్నప్పుడు మాత్రం బరువుగా ఉండాలి. అలా బరువుగా ఉండే కాయ లోపల నీళ్లు, గుజ్జు ఎక్కువగా ఉంటుంది. అందుకే సాధారణ పరిమాణంలో ఎక్కువ బరువు ఉన్న కాయలను సెలక్ట్ చేసుకోవాలి.

**మచ్చలు** కొన్ని పుచ్చకాయలపై ఒకవైపు తెలుపు, మరోవైపు గోధుమరంగు మచ్చలు కనిపిస్తుంటాయి. ఈ మచ్చలు ఎంత ముదురు రంగులో ఉంటే ఆ కాయ అంత రుచిగా ఉంటుందని అర్థం. కొన్నికాయలపై పిచ్చిగీతలు గీసినట్లుగా ఉంటాయి. ఈ కాయలు కూడా రుచిగా ఉంటాయి.

**ఆరోగ్య ప్రయోజనాలు:** -పుచ్చకాయతినడం వల్ల కడుపు శుభ్రంగా ఉంటుంది. ఎక్కువగా ఆకలి అనిపించదు. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. ఈ పండులో విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉన్నందున అనేక వ్యాధులను నివారిస్తుంది. వ్యాయామం తర్వాత పుచ్చకాయ తింటే శరీరంలో వాపు తగ్గుతుంది. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వేసవిలో పుచ్చకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. చల్లనినీళ్లతోపాటు పుచ్చకాయను తింటే ఆరోగ్యానికి ఏంతో మేలు.

## డాక్టర్ తాడేపల్లి పతంజలి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించినజగద్గురు శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ ఈశ్వరియ ఇచ్ఛా సేథి వైద్య జల సంరక్షణ తాగునీటిని చాలా ప్రభావవంతంగా అమలు చేసింది! ఈరోజు ఆయన ప్రారంభించిన వైద్య విభాగం, విద్యా విహార్ మరియు ఇతర కార్యకలాపాలు చేర్చబడ్డాయి! మానవీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను శ్రీ సత్యసాయిబాబా అందించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడేపల్లి పతంజలి రచించిన పుస్తకాన్ని జగద్గురు శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి ఆవిష్కరించారు! ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీలంక సుబ్రమణ్యం, శంకరమఠం అధ్యక్షులు డాక్టర్ రవిరాజు, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పిఆర్ఎస్ నాయుడు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వాహన పన్ను బకాయి దారులు బకాయిలు వెంటనే చెల్లించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో జిల్లా రవాణా అధికారి ఎమ్ వీర్రాజు వాహన పన్ను బకాయిలు, వాహనాలపై ఉన్న బకాయిల చెల్లింపు, వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు, రోడ్ సేఫ్టీ వంటి పలు అంశాలపై చర్చించారు. అనకాపల్లి జిల్లాలో 6818 వాహనాలు ప్రభుత్వానికి పన్ను బకాయి ఉన్నట్టు రవాణా శాఖ అధికారులు గుర్తించారు. ఈ పన్నుల రూపంలో ప్రభుత్వానికి సుమారు 12 కోట్ల రూపాయలు బకాయి ఉన్నారు. కనుక ఈ వాహనాలపై చర్యలకు రవాణా శాఖ ఉపక్రమించింది.

పన్ను బకాయి ఉన్న వాహన యజమానులకు ఫోన్ ద్వారా సంప్రదించడం, నోటీసులను పంపించడం, మెసేజ్ ల ద్వారా సమాచారం తెలియజేయడం జరుగుతుంది. మోటార్ వాహన ఇన్స్పెక్టర్ ల ద్వారా తనిఖీలు (స్పెషల్ డ్రైవ్స్) చేస్తున్నాం. జనవరి నెలలో 1123 కేసుల ద్వారా రూ. 91 లక్షల రూపాయలు బకాయిలు వసూలు చేయడమైనది.

కేసుల ద్వారా పన్ను చెల్లించాల్సి వస్తే 200% అపరాధ రుసుంతో చెల్లించాల్సి ఉంటుంది. కనుక వాహన పన్ను బకాయి ఉన్న వాహన యజమానులకు వెంటనే ఆన్లైన్ ద్వారా పన్ను చెల్లించవలసినదిగా కోరడమైనది.కొంత మంది వాహన యజమానులు వాహనాలను స్క్రాప్ చేసినట్టు తెలియజేస్తున్నారు. కానీ వారు పన్ను బకాయిలు చెల్లించి, ఆన్లైన్ ద్వారా వాహన రిజిస్ట్రేషన్ రద్దు పరచుకోవాలి. అలాగే వాహన యజమానులకు తెలియజేయునది ఏమనగా, వాహనాలను తుక్కు కింద అమ్మాలన్నా, పాత సామాను కింద అమ్మాలన్నా ముందుగా వాహన రిజిస్ట్రేషన్ ను ఆర్. టి. ఓ. కార్యాలయంలో రద్దు పరచుకోవాలని కోరారు.కార్డ్ ల కొరత వలన ఆగస్ట్ 2021 నుండి డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు మరియు ఫిబ్రవరి 2022 నుండి రిజిస్ట్రేషన్ కార్డ్ లు సంభదిత వ్యక్తులకు పంపించ లేకపోయామని, త్వరలో వారి కార్డ్ లను పోస్ట్ ద్వారా వారికి పంపించడం జరుగుతుంది అని తెలిపారు.

## ఎన్టీఆర్ వైద్యాలయాన్ని సందర్శించిన జనసేన నేత పరుచూరి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు సోమవారం అనకాపల్లి జిల్లా ఆసుపత్రి ని సందర్శించారు.ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలు గురించి ఆస్పత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో తాళాలు వేసి ఉన్న టాయిలెట్లకు తాళాలు వేసి ఉండడంతో సూపర్వైజర్ ని పిలిపించి తాళాలు తీయించి పరిశీలించారు. ఆస్పత్రి పరిశుభ్రతపై వైద్యులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వైద్యం కోసం వచ్చిన అనేక మంది ప్రజలు నేరుగా భాస్కరరావు తో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులుఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.సుమారు గంట సేపు ఆస్పత్రిలో అన్ని వార్డులు తిరిగి తరువాత మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఆసుపత్రిలో గుర్తించిన సమస్యలు లోటుపాట్లు పై కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక మంత్రి అమర్ ని ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్ లో ఒక గంట ఉంచితే కానీ ఆయనకి ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తెలియవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## బుద్ధ వెంకన్నను సత్కరించిన తెలుగుదేశం నాయకులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం నకు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర జోన్ 1 పరిశీలకులు బుద్ధ వెంకన్న స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు విచ్చేశారు. అనకాపల్లిపార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వెంకన్నకు పూలమాలవేసి శాలువాతో సత్కరించిశ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ,మాడుగుల నియోజవర్గ ఇన్చార్జి పి వి జి కుమార్ ,య లమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ,వెంకన్నను శాలువాతో సత్కరించారు అనంతరం రాష్ట్ర పార్టీ నాయకులు పార్లమెంట్ కమిటీ సభ్యులు వెంకన్నకు ఘనంగా సత్కరించారు.

## 65 వ వార్డ్ లో సమస్యలపై జోనల్ కమిషనర్ కి వినతి




గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక 65వ వార్డులో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై వార్డు టీ డి పి అధ్యక్షుడు రట్టి వాసు ఆధ్వర్యంలో డ్రైనేజీ సమస్యలపై అలాగే తాగునీటి సమస్యపై వీధిలైట్లు సమస్యలపై గాజువాక మున్సిపల్ కమిషనర్ గారికి వార్డ్ మహిళాలు మరియు వాంబే కాలనీ మహిళలు పెద్దయేత్తున ధర్నా నిర్వహించి కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, వార్డ్ క్లస్టర్ ఇంచార్జ అంగ కృష్ణ,, ముద్దాన లక్ష్మీనారాయణ, విల్లూరి శివప్రసాద్, కంచిపాటి అప్పలరాజు, జిల్లా మహిళా అధికార ప్రతినిధి సమ్మిడి ఉమా, రట్టి జయమ్మ, వి శాంతి, రట్టి సంతోష్ డి విజయ్ కోరిబిల్లి రమణమ్మ, తదితర మహిళలు పెద్దయేత్తున పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో యోగ శిక్షణ కార్యక్రమం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో అనకాపల్లి యోగ గురువు ఎమ్. జగన్, ఎమ్. లీల ప్రాధమిక, శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం పై విద్యార్థులకు శిక్షణా కార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్ల నరసింహం గారు మాట్లాడుతూ, ప్రతి మనిషి మానసిక, శారీరక, ఒత్తిడికి గురి అవుతున్న దానిని నుంచి యోగ చేయటం ద్వారా ఒత్తిడి తగ్గుతుందని తెలియ చేసారు. జగన్ మాట్లాడుతూ యోగ ద్వారా ఎనర్జీ ని గైన్ చేయవచ్చును అని తెలియ చేసారు. ధ్యానం చేయటం వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ యోగ శిక్షణా తరగతులు వారానికి రెండు సార్లు జరుగుతున్నాయి అని ఈ శిక్షణలో విద్యార్థులు సిబ్బంది పాల్గొంటున్నారు అని తెలియచేసినారు. దీనికి సంభందించి యోగాసనాలు పద్మాసనం, మయూరాసనం, వృక్షాసనం, భుజంగాసనలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ , ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఎ.కిరణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ బి.సిహెచ్.శ్రీనివాస రావు, అకడమిక్ డీన్ ఎ.కృష్ణ నాగ్ గారు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.వైకుంట రావు డీన్ అడ్మిన్ కె.ఎస్.ఈశ్వర రావు పాల్గొన్నారు.

## కామాక్షి అమ్మవారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం నిదానం దొడ్డి లో కొలువైన శ్రీ కామాక్షి దేవి ఆలయంలో ఆదివారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని పట్టణ కార్పెంటర్ సంఘం శాశ్వత గౌర వ అధ్యక్షులు కోసూరి మన్మధరావు ప్రారంభించారు. పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 19 తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కార్యక్రమం జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈనెల 18 వ తేదీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని రథోత్సవం గవరపాలెం కామక్షమ్మ ఆలయము నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు గా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి చేరుకుంటుంది, ఆరోజు రాత్రి అండర్ బ్రిడ్జి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి వద్ద శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణం మహోత్సవం ఘనంగా జరుగుతుందని వీటితోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున అండర్ బ్రిడ్జి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి వద్ద భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం గౌరవ అధ్యక్షులు ఎండపల్లి మోహన్ బ్రహ్మాజీ, అధ్యక్షులు వానపల్లి కొటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కొటేశ్వరరావు, కోశాధికారి మునాసనరామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSIOIN-I AT VISAKHAPATNAM
C.C.No.221/2020
Between:
Dhananjay Kumar .. Complainant
And:
M/s Lakshmi Nivas Infra Projects and two others ..Opposite Parties.
To, R-3)
M/s Rama Krishna Housing Projects Pvt Limited rep by its Managing Director P.V. Anjani Kumar its site office at House No.3, Survey No.334, E Bonangi Villagae Parawada (M), Visakhapatnam-531021.
NOTICE
Please take notice that the above named complainant filed above case for recovery of amount which is posted to 17-02-2023.
Therefore please take notice that you are hereby requested to appear before the above court at 10:30AM either in person or through an advocate failing which the matter will be decided as ex-parte.
VISAKHAPATNAM ADVOCATE FOR COMPLAINANT
Date: 08-02-2023

## ఘనంగా పెట్రోలింగ్ మొబైల్ వాహనం ప్రారంభోత్సవం



అరకులోయ, (విశాఖ సమాచారమ్): అల్లూరి జిల్లా ప్రజలకు నిరంతరం సేవలందించేందుకు పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని సోమవారం అరకులోయలో ఘనంగా ప్రారంభించిన అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ఈ వాహనం వీధులంట రోడ్ల పైన తిరుగుతూ ఉంటుందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటుందని దీనివలన దొంగతనాలు ట్రాఫిక్ జాములు అరికట్టగలుగుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి బాబు, ఎస్ఐ సతీష్ కుమార్, పోలీస్ సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, యాసిన్, అరకులోయ సర్పంచ్ దాసుబాబు, పద్మాపురం సర్పంచ్ మరియు వాయుపుత్ర మోటర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్న గంటా రవితేజ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న ప్రత్యక్ష దైవం శ్రీసూర్యనారాయణ స్వామివారిని సినీ నటుడు, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ, ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు ఆలయ మర్యాదలతో సన్నాయి మేళాలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి కోటేశ్వరరావు, సాలాపు మోహన్, జి రామకృష్ణప్రసాద్, జి రవికుమార్, దుర్గనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కైలాసగిరి ఆర్మ్ రిజర్వు మైదానంలో సాయుధ బలగాల కవాతు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 1984లో విశాఖపట్నం రూరల్ జిల్లా ఏర్పడినప్పటి నుండి గ్రేహౌండ్స్ యూనిట్లతో సమానంగా మావోయిస్టు వ్యతిరేక కార్యచరణ విధుల్లో పాల్గొనడం ద్వారా మావోయిస్టుల కదలికల నియంత్రించడానికి పూర్వపు విశాఖపట్నం జిల్లా సాయుధ దళాలు ముఖ్యమైన పాత్ర పోషించాయని జిల్లా ఎస్పీ గౌతమిశాలి అన్నారు. వార్షిక మోబిలేషన్ విజయవంతం అయిన సందర్భంగా కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ మైదానం లో సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వ పరిపాలన విధానంలో భాగంగా, విశాఖపట్నం రూరల్ జిల్లాను రెండు జిల్లాలుగా విభజించారు. ఈ కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలు గత ఏడాది ఏప్రిల్ 4 నుండి పరిపాలన కార్యకలాపాలు ప్రారంభించాయి.అనకాపల్లి జిల్లా ఆర్మ్ రిజర్వ్ సాయుధ దళం అనకాపల్లి జిల్లా పోలీసు పరిపాలనలో వెన్నెముకగా ఉంటూ వివిధ సమస్యలను నియంత్రించడంలో బాగా కృషి చేస్తుందన్నారు.ఈ వార్షిక మొబిలైజేషన్ సాయుధ పోలీస్ సిబ్బంది క్రమశిక్షణను, నైపుణ్యాన్ని పెంచడంలో దోహదపడుతుందన్నారు.

అనకాపల్లిలో జరిగే ఉత్సవాల బందోబస్తు, వీఐపీ బందోబస్తు, ఎస్కార్ట్ వంటి ఇతర శాంతి భద్రతల బందోబస్తు విధులలో సమర్థవంతంగా పాల్గొనడం, ఖైదీ ఎస్కార్ట్ మరియు ఏజెన్సీలోని గంజాయి ధ్వంసం మొదలైన విధులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాయుధ బలగాలు సత్తా చాటాయన్నారు.

ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది విధుల్లో మంచి పనితీరు కనబరుస్తూ, సివిల్ పోలీస్ కు సహకరిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, రాబోయే రోజుల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు.సిబ్బంది సంక్షేమం విషయంలో సీనియార్టీ ప్రకారం లోన్ అప్లై చేసిన వారికి, అవసరమైన వారికి వెల్ఫేర్




లోన్స్ మంజూరు చేస్తున్నామన్నారు.

పోలీస్ సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, చెడు అలవాట్లు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బంది అందరికీ త్వరలో హెల్త్ చెకప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి. సత్యనారాయణరావు, ఏ.ఎస్.ఆర్ జిల్లా ఆర్మ్ రిజర్వ్ అదనపు ఎస్పీ వి. సత్తిరాజు, ఆర్మ్ రిజర్వ్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు/రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరసింహారావు, అప్పలనాయుడు, రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, వెంకట్రావు, సతీష్, అర్ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అనకాపల్లి రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులో ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏటా 40 కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూర్చుతూ 167 ఏళ్లుగా పట్టణంలో ఉన్న అనకాపల్లి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వినియోగదారులకు దూరంగా తరలించేస్తున్నారు. ఈ మేరకు చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నాయి. కార్యాలయం తరలింపునకు 2023 డిసెంబర్ 21న జిల్లా రిజిస్ట్రార్ దినపత్రికల్లో వాణిజ్య ప్రకటన ఇచ్చారు. ఆ ప్రకటనలో భవన కొలతలు, విస్తీర్ణం, దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు లేదు. ఈ వ్యవహారంలో ముందుగా 'ఆర్థిక' లావాదేవీలు చోటుచేసుకున్నాయని ప్రచారం జరుగుతోంది. పరిపాలన సౌలభ్యం కోసం కార్యాలయాన్ని మార్చవచ్చు. ఆ మార్పు ప్రజలకు అనుకూలంగా సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఉండాలి తప్ప ఇబ్బందులకు దారితీయరాదు. తాజా చర్యల వల్ల అదే పరిస్థితి నెలకొంటుంది.1856 సంవత్సరం నుంచి 2019 వరకు శాశ్వత భవనంలో ఉన్నపుడు, 2019లో అద్దె భవనంలోకి మారినపుడు 167 ఏళ్లుగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పట్టణ ప్రాంతంలో ఉంది. కారణాలేమైనప్పటికీ ... తాజాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణానికి శివారు ఎ.ఎం.ఎ.ఎల్.కళాశాల కొత్తూరు జంక్షన్ ఎన్.హెచ్.-16 ఏరియాకు తరలింపు జరగనున్నదని సమాచారం. ఈ ప్రాంతం భారీ వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చు వినియోగదారులకు రవాణా (బస్సు, రైలు, ఆటోలు) సౌకర్యం ఉండదు. చలానాల చెల్లింపులకు అందుబాటులో బ్యాంకులు అదే విధంగా హోటల్స్, ఇంటర్నెట్, జిరాక్స్ కనీస సదుపాయాలుండవు. ఒక ఆస్తి రిజిస్ట్రేషన్ క్రయవిక్రయాల సమయంలో కనీసం 6 నుంచి 10 మంది హాజరవుతారు. వీలునామా, గిఫ్ట్ డీడ్‌లు, ఇతర రిజిస్ట్రేషన్ విభాగం సేవలు పొందడానికి ఎక్కువగా వృద్ధులు వస్తుంటారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చు కక్షిదారులు ఎన్.హెచ్.-16లో రోడ్డుకు అటు ... ఇటు ప్రయాణం చేసినపుడు వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే వీలుంది. కాలం, ధనం వృధా అవుతుంది. రోజుకు 70 నుంచి 100 లావాదేవీలు జరుగుతున్నాయి. కనీసం 400 నుంచి 500 మంది ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు.బ్రిటిష్ కాలంలో సర్వే నెంబర్ 15/4లో 2,032.8 చ.గ. (ఎ..0-42 సెంట్లు ) విస్తీర్ణంలో 1856లో పట్టణ నడిబొడ్డున శాశ్వత భవనంలో ఏర్పాటైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుందని, కొత్త భవనం నిర్మించనున్నామని సాకుగా చూపించి 2019లో ప్రైవేటు భవనంలోకి అక్కడ నుంచి తరలించేశారు. పక్కనే ఉన్న ఈ భవనం కన్నా పురాతనమైన తహశీల్దార్ కార్యాలయం నేటికీ అక్కడే సేవలందిస్తుంది. రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేటు భవనంలోకి తరలించడంలో ఆర్థిక లావాదేవీలు చోటు చేసుకున్నాయని అప్పట్లో ఆరోపణలు వెలువడ్డాయి. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మార్కెట్ ధర ప్రకారం పాత కార్యాలయం, స్థలం విలువ రూ. 7.72 కోట్లు కాగా బహిరంగ మార్కెట్ విలువ రూ. 30 కోట్లు. శాశ్వత స్థలం, భవనం ఉండి కూడా నెలకు రూ. 48,600 చొప్పున 2019 ఆగస్టు నుంచి 2023 ఫిబ్రవరి నాటికి 43 నెలలకు 'అధికారిక' ఒప్పందం ప్రకారం భవన యజమానికి రూ. 20.90 లక్షలు అద్దె చెల్లించినట్టు భోగట్టా ! దీనికి ఇంకా అనధికారికంగా అధిక మొత్తం చెల్లిస్తున్నట్టు సమాచారం !! ఆఫీసు నిర్వహణ ఖర్చులు అదనం. శాశ్వత స్థలం, భవనం ఉండి కూడా నాలుగేళ్లుగా కొత్త భవన నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడంతో అద్దె రూపంలో 20 లక్షలకు పైగా ప్రజాధనం దుర్వినియోగమైంది.

ఈ కార్యాలయం ద్వారా ఏటా రూ. 40 కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి వస్తుండగా అధిక మొత్తం అనకాపల్లి పట్టణం నుంచి సమకూరుతుంది. ఫైళ్లు బయటపెట్టడంలో గోప్యత ఎందుకు ? : ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు సమాచారాన్ని ఆర్టీఐ చట్టం ప్రకారం జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కోరగా స్పందించలేదు. గోప్యత పాటించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రార్ కార్యాలయం 167 ఏళ్లుగా పట్టణ ప్రాంతంలోనే ఉన్న విషయాన్ని గుర్తించి కక్షిదారులు, రికార్డులు సురక్షితను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పట్టణ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం చెల్లిస్తున్న అద్దె కన్నా తక్కువ ధరకు, రికార్డుల భద్రతకు, ప్రమాదాల నిరోధానికి, సౌకర్యాల కల్పనకు పట్టణంలోనే భవనాలు లభ్యమవుతాయి. తక్షణం ఎన్.హెచ్.-16కు తరలింపు ప్రక్రియను ఉపసంహరించుకోవాలి. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన పాత రిజిస్ట్రార్ కార్యాలయం స్థలం, భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమిషనర్, ఇనస్పెక్టర్ జనరల్, డీఐజీ, జిల్లా కలక్టర్‌లకు ఫిర్యాదు చేసినట్టు వెంకటరమణ తెలిపారు.

## మంచి ఆర్థిక ప్రవర్తన-మీ రక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మంచి ఆర్థిక ప్రవర్తన-మీ రక్ష అనే థీమ్‌తో ఈనెల 13 నుండి 17 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం నిర్వహించబడుతోంది. సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా పోస్టర్ ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ, పీడీ డిఆర్డిఏ లక్ష్మి పతి, ఎల్డిఎం సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.

## సరైన ఆర్థిక వ్యవహారమే మనల్ని కాపాడుతుంది



విజయనగరం: బ్యాంకు వినియోగదారులను అప్రమత్తం చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పలు సూచనలు చేసింది. ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచడానికి పోస్టర్లను ముద్రించింది. సరైన ఆర్థిక వ్యవహారమే మిమ్మల్ని కాపాడుతుంది అనే నినాదం తో ముద్రించిన ఈ పోస్టర్లను స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సూర్య కుమారి. ఎల్.డి.ఎం శ్రీనివాసరావు, బ్యాంకు ఉన్నతాధికారులు ఆవిష్కరించారు.

ఇప్పుడు పొదుపు చేయండి, భవిష్యతును సురక్షితం చేసుకోండి, పొదుపు చేసే అలవాటే మిమ్మల్ని ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడగలదు అనే విషయాన్నీ ప్రజలు గమనించాలని ముద్రించారు. ఓ.టి.పి, పాస్ వర్డ్ పిన్ లేదా బ్యాంకు ఖాతా వివరాలను ఇతర వ్యక్తిగత వివరాలను ఎవ్వరితోనూ పంచుకోకూడదని పోస్టర్ల ద్వారా చైతన్యం చేయడం జరుగుతుందని ఎల్.డి.ఎం తెలిపారు. ఫోన్ లో గోప్యమైన సమాచారం అనగా కాంటాక్ట్ మెసేజ్ లు, లొకేషన్, కెమెరా, గ్యాలరీ వంటి మొదలైన వాటిని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్త వహించాలన్నారు.

కష్టపడి సంపాదించిన డబ్బు విలువైనదని, తెలివిగా ఖర్చు చేయాలనీ, మందుగా బడ్జెట్ చేయు, తర్వాత ఖర్చు చేయు అనే అంశాలను పోస్టర్ నందు పొందుపరచారు. రుణాలు పొందాలనుకునే వారు నియంత్రిత సంస్థల నుండే , అవసరం ఉన్నంతే రుణాలు తీసుకోవాలని ఆర్.బి.ఐ అవగాహన కలిగిస్తోంది.

## ఘనంగా శ్రీ చెంచమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో గల గర్నికం గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ చెంచమ్మ తల్లి (బాల పేరంటలు) అమ్మవారి యొక్క జాతర మహోత్సవాలు గత వారం రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉండేటటువంటి సుమారు 140 మంది మహిళలు, చిన్నారులు, పురుషులు కూడా అమ్మవారి యొక్క మాలధారణ ధరించారు.ఈ మాల ధరించిన భక్తులు తో ప్రతిరోజు వేకువ జామున ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయం లో నిర్వహిస్తుననట్టు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు వేకువజాము మూడు గంటల నుంచి కూడా కలశ పూజ కార్యక్రమాన్ని ఆలయం లో ప్రారంభించారు .ఈ కలశాలన్నీ కూడా పూజా కార్యక్రమం అనంతరం మహిళలు చిన్నారులు,మాలాధారణ ధరించిన వాళ్లంతా కూడా గ్రామ పుర విధుల్లో బాల పేరంటాలని తీసుకొని ఊరేగింపుగా వెళ్తారు అనంతరం మళ్లీ ఆలయానికి చేరుకొని అమ్మవారికి కలశ పూజ కార్యక్రమాన్ని ముగిస్తారు.ఈనెల 15వ తేదీన ఈ అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. బాల పేరంటలు చెంచమ్మ గా అందరికి తెలుసు, బాల చెంచమ్మ భర్త వ్యవసాయ పనికి వెళ్లి పాము కాటుకు గురయ్యి అక్కడే మరణించాడు. అప్పుడు ఆవిడ భర్త చితి తో సహా చెంచమ్మ సతి సహగమానం చేసి అక్కడే మరణించింది.దాంతో అప్పటినుంచి చెంచమ్మ ని బాల పేరంటలు గా ఈ ప్రాంతంలో కొలుస్తారు.ఈ ప్రాంతంలో ఈ అమ్మవారి యొక్క పేర్లు కూడా అందరూ పెట్టుకోవడం విశేషం...ఈ ప్రాంతం లో సంతాన లక్ష్మిగా ఇక్కడ ఈ అమ్మవారిని కొలుస్తారు



## కేంద్రీయ విద్యాలయం అభ్యర్థుల ఎంపిక, కోటా పై వివరాలు తెలపండి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పార్లమెంట్ సమావేశంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి సోమవారం కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గత మూడేళ్లలో జరిగిన అడ్మిషన్ వివరాలు తెలపాలని సంబంధిత శాఖను పార్లమెంట్లో సోమవారం అడిగారు. అలాగే అభ్యర్థుల ఎంపిక కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కోటా విధానమును తెలిపాలన్నారు.

ప్రభుత్వం ఇటీవల ఏదైనా విచక్షణ కోటాను రద్దు చేసిందా అన్నారు. దీనికి బదులుగా ఏదైనా ప్రత్యామ్నాయ ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందా అన్నారు.

విద్యా మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సుభాస్ సర్కార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో కేంద్రీయ విద్యాలయ సంగతన్ (కె వి ఎస్) యొక్క సంబంధిత అడ్మిషన్ వివరాలపై మాట్లాడారు. తమిళనాడుతో సహా, వివిధ కోటాలో ప్రత్యేక నిబంధనల క్రింద కేంద్రీయ విద్యాలయాల్లో (%ఖఎం%) రాష్ట్ర / యుటీ వారీగా అడ్మిషన్ల వివరాలు వెల్లడించారు. కె వి ఎస్ ప్రత్యేక పాత్రను కలిగి ఉందనీ రక్షణ అండ్ పారా- మిలిటరీ సిబ్బంది, సెంట్రల్ అటానమస్ బాడీలు, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లు (పి ఎస్ యు లు) మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (పిఎస్‌యులు)తో సహా బదిలీ చేయగల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వార్డుల విద్యా అవసరాలను తీర్చడానికి స్థాపించబడిందన్నారు. దేశవ్యాప్తంగా ఒక సాధారణ విద్యా కార్యక్రమాన్ని అందించడం ద్వారా. తాజాగా

ఈ ప్రయోజనం కోసం అభివృద్ధి చేసిన ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా క్లాస్- ఎల్‌లో ప్రవేశం జరుగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయాలలో అడ్మిషన్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి తల్లిదండ్రులచే దరఖాస్తులను సమర్పించడం, తాత్కాలిక ఎంపిక జాబితా మరియు అభ్యర్థుల వెయిటింగ్ లిస్ట్ వంటి క్లాస్-1లో తాజా అడ్మిషన్ యొక్క మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా జరిగిందన్నారు. ఇది మానవ తప్పిదాల తొలగింపు , పారదర్శకతను మెరుగుపరిచిందని పేర్కొన్నారు.

వ్యవస్థలో గుణాత్మక మార్పులను తీసుకురావడానికి ప్రతి సంస్థ తన విధానాలు, విధానాలను పునఃపరిశీలిస్తూనే ఉంటుందన్నారు. కేంద్రీయ విద్యాలయ సంగతన్ విద్యా మంత్రి కోటా, గ పార్లమెంట్ సభ్యులు, ఛైర్మన్, విద్యాలయ నిర్వహణ కమిటీ, స్పాన్సరింగ్ అథారిటీ మొదలైన కొన్ని నిబంధనలను ఉపసంహరించుకుందన్నారు.

## వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలి



**అల్లూరి జిల్లా , పాడేరు (విశాఖ సమాచారమ్):** వైసీపీ సర్కార్ రద్దు చేసిన 26 ఎస్సి ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం అల్లూరి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ (కోనసీమ) ఇంచార్జి పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం లో అయన పాల్గొని మాట్లాడారు, ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి బీజేపీ నేతలకు పూలమాలలు వేసి 24 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దారి మల్లించిన ఎస్సిఎస్టీ సంక్షేమ పథకాలు ఎస్సి ఎస్టీ ల కోసం ఖర్చు చెయ్యాలన్నారు, అంబేద్కర్ విదేసి విద్యా స్కీమ్, ప్రధాన మంత్రి ఆదర్స్ గ్రామ యోజన, స్టాండప్ ఇండియా, ఎస్సి ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల మధ్యాహ్నం 2 గంటల కు దీక్ష కుదించారు అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి తో అందరూ వినతిపత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమం లో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు, ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షుడు చింతా దుర్గారావు,జిల్లా ఉపాధ్యక్షుడు సెరభ వేమనబాబు, జిల్లా కోశాధికారి ఆనంద్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, జిల్లా కార్యదర్శి ఈ స్వప్న కుమారి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు,జిల్లా గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు కదుళ్ల శ్రీనివాసరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, కార్యదర్శి తాంగుల కళావతి, ఎస్టీ మోర్చా నేతలు రామ్ చంద్ర, కిల్లో ఆనంద్, కొర్ర ఆనంద్, జి మాడుగుల మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్ హుకుంపేట అధ్యక్షుడు వం తాల గాసన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి







జననం
(02-03-1960)

మరణం
(12-02-2023)

**మారేడిపూడి నారాయణ రావు (నానాజీ) గారు**
**విశాఖ సమాచారమ్ విలేఖరి, చోడవరం**

**ఆదివారం ఉదయం (12-02-2023) స్వర్గస్తులయ్యారు. ఆయన అకాల మరణానికి చింతిస్తున్నాము. అతని ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాము.**

**ఇట్లు**
**కుటుంబ సభ్యులు**

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488